www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 290 | పేజీలు : 12 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | ఆదివారం 30-06-2024

MHR TV

www. mhrtv.com



డీఎస్ పార్థీవదేహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు

# డీఎస్ ఇకలేరు..

## హైదారాబాద్ లోని తన నివాసంలో గుండెపోటుతో మృతి

- కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు
- అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్‌కు భౌతికకాయం
- కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన డీఎస్
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- సంతాపం ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం కేసీఆర్
- నివాళులర్పించిన ప్రముఖులు, రాజకీయ నేతలు

**హైదరాబాద్, జూన్ 29, (ప్రజాస్వరం):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పీసీసీ చీఫ్, రాజ్యసభ మాజీ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెల్లవారుజామున 3 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి ఏపీలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డీఎస్ మంత్రిగా సేవలందించారు. పీసీసీ అధ్యక్షుడిగానూ ఆయన పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2015లో బీఆర్ఎస్ లో చేరిన డీఎస్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం మళ్లీ కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. డీఎస్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో చిన్న కుమారుడు ధర్మపురి అర్వింద్ ప్రస్తుతం బీజేపీ తరపున నిజామాబాద్ ఎంపీగా ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. 1948 సెప్టెంబర్ 27న జన్మించిన డీఎస్ నిజాం కళాశాల నుంచి డిగ్రీ పూర్తిచేశారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలోకి దిగిన ఆయన నిజామాబాద్ అర్బన్ నుంచి తొలి సారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అనంతరం 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచారు. 1989 నుంచి 1994 వరకు గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా, 2004 నుంచి 2008 వరకు ఉన్నతవిద్య, అర్బన్ లాండ్ సీలింగ్ శాఖల మిగతా 2 లో..

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు

- తమిళనాడు విరుధ్‌నగర్‌లో భారీ ప్రమాదం
- మందు కలిపే ప్రయత్నంలో జరిగినట్టు సమాచారం
- నలుగురు మృతి....ఎనిమిది మందికి గాయాలు

2

## మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కన్నుమూత

- ఉట్నూరు తన నివాసంలో అస్వస్థత
- వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి

2






## ప్రపంచ చాంపియన్

# టీమ్ ఇండియా

- టీ 20 వరల్డ్ కప్‌లో సౌత్ ఆఫ్రికాపై ఘన విజయం
- ఆద్యంతం ఉత్కంఠగా సాగిన మ్యాచ్
- ఏడు పరుగుల తేడాతో కప్ కైవసం చేసుకున్న భారత్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లీ

- ఇన్నర్, ఔటర్ రింగు రోడ్డు కోసం భూ సేకరణ పూర్తి చేయాలి
- నేషనల్ హైవేలకు కనెక్ట్ అయ్యేలా ఉండాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి
- నాలాలు ఆక్రమణలు గుర్తించకుండా చూడాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉమ్మడి వరంగల్ లో పర్యటన

2



వరంగల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి



## హైదరాబాద్‌కు దీటుగా

# వరంగల్‌ను తీర్చిదిద్దుతాం

## నల్గొండ డీసీసీబీ

# కాంగ్రెస్ ఖాతాలోకి

- చైర్మన్ గొంగడి మహేందర్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానం
- 2021లో సహకార సంఘాల ఎన్నికల్లో పీఠం కైవసం చేసుకున్న బీఆర్ఎస్
- నూతన చైర్మన్ గా కుంభం శ్రీనివాస్ రెడ్డి..!
- రేపు ఎన్నుకునే అవకాశం




**నల్గొండ, జూన్ 29, (ప్రజాస్వరం):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ ఎస్‌కు మరో షాక్ తగిలింది. డీసీసీబీ ఛైర్మన్ గొంగడి మహేందరెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో ఆయన పదవి కోల్పోవడంతోపాటు డీసీసీబీ ఛైర్మన్ వ్యవహారంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ పార్టీకి చెందిన వారికి ముఖ్య పదవులను కట్టేబట్టే ఆలోచనల్లో ఆ పార్టీ నేతలు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు గెలుచుకున్న కాంగ్రెస్.. డీసీసీబీ పీఠంపై కన్నేసింది. 2021 ఫిబ్రవరిలో జరిగిన నసహకార సంఘాల ఎన్నికల్లో గెలిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా గొంగిడి మహేందర్ రెడ్డి మిగతా 3లో..



ఆంజనేయస్వామి పటంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో కొండగట్టుకు..
- ఆలయంలో ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన అభిమానులు, జనసేన శ్రేణులు

# అంజన్న సన్నిధిలో పవన్

- ఆర్మీ యుద్ధ విన్యాసాల్లో అపశ్రుతి..
- నదిని దాటుతుండగా కొట్టుకు పోయిన యుద్ధ ట్యాంక్
- లడఖ్ లోని నియోమా-చుషుల్ ప్రాంతం వద్ద ఘటన

2

# ఐదుగురు జవాన్లు మృతి





# అమర్‌నాథ్ యాత్ర షురూ

## 4603 మందితో బయలుదేరిన మొదటి బ్యాచ్

## భారీ ఎత్తున భద్రత బలగాల మోహరింపు

**జమ్మూ, జూన్ 29 :** భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం ప్రారంభమయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 52 రోజులపాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 19తో ముగుస్తుంది. 48 కిమీ. నున్వాన్-పహల్గామ్ మార్గం, 14 కిమీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్మూలోని భగవతినగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 మందితో మొదటి బ్యాచ్ ను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులతో రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్ష ణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు.

# వరంగల్ ను తీర్చిదిద్దుతాం..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉమ్మడి వరంగల్ లో పర్యటన

**వరంగల్, హన్మకొండ, జూన్ 29 (ప్రజాస్వరం ):** ఉమ్మడి వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి శనివారం పర్యటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలించి, పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్ టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం వేయాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలన్నారు వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20 రోజులకోసారి ఇన్ చార్జి మంత్రి సమీక్ష నిర్వహించాలని సూచించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. వరంగల్ లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

## పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు

### తమిళనాడు విరుధ్ నగర్ లో భారీ ప్రమాదం

### మందు కలుపుతుండగా జరిగినట్లు సమాచారం

### నలుగురు మృతి.. ఎనిమిది మందికి గాయాలు

**చెన్నై జూన్ 29:** తమిళనాడు విరుధ్ నగర్ లో భారీ ప్రమాదం జరిగింది. టపాసుల ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. మరో 8 మందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణించిన తమవారిని చూసి కుటుంబ సభ్యులు కన్నీటిపర్యం అయ్యారు. ఆ కుటుంబ సభ్యులు కన్నీళ్లతో ఆ ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. టపాసుల మందు కలిపే క్రమంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణంపై విచారణ జరుపుతున్నారు. కాగా ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఐదుగురు జవాన్లు మృతి

### ఆర్మీ యుద్ధ విన్యాసాల్లో అపశృతి

లడఖ్ జూన్ 29 : లడఖ్ లో ఇండియన్ ఆర్మీ యుద్ధ విన్యాసాల్లో అపశృతి చోటుచేసుకుంది. T-72 ఆర్మీ యుద్ధ ట్యాంక్ నదిని దాటుతుండగా.. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో కొట్టకుపోయింది. ఈ ఘటనలో యుద్ధ ట్యాంక్ తోపాటు ఐదుగురు జవాన్లు నీటిప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు.లడఖ్ లోని నియోమా-చుషుల్ ప్రాంతంలోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ ఎసి) సమీపంలో దౌలత్ బేగ్ ఓల్డీ ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.ఐదుగురు సైనికులతో T-72 ట్యాంక్ నదిని దాటుతుండగా ఆకస్మిక వరదల కారణంగా మునిగిపోయింది. అధికారులు తెలిపారు. సంఘటన సమయంలో ట్యాంక్ లో ఒక జేసీఓ, 4 జవాన్లతో సహా ఐదుగురు సైనికులు ఉన్నారు. ఒకరి ఆచూకీ లభించింది. ఇతరుల కోసం ఆపరేషన్ కొనసాగుతుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పిసి ఘోష్ కమిషన్ గడువు పొడిగింపు

### మరో రెండు నెలలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్ జూన్ 29 (ప్రజాస్వరం):** కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పిసి ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నెలతో పిసి ఘోష్ కమిషన్ గడువు పూర్తవుతుంది. కాగా విచారణ కొనసాగుతున్నందున గడువును ఆగస్టు 31 వరకు పొడగించారు.విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సిఈలు, ఇతర ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల ఆరంభంలో నిర్వహించిన విచారణ సందర్భంగా న్యాయమూర్తి పిసి. ఘోష్ ఆదేశించారు. దాంతో 60 మంది సీల్డు కవర్లలో గురువారం అఫిడవిట్లను దాఖలు చేసినట్లు తెలిసింది.

## రూ. 10 కోసం హత్య

### ఆటో డ్రైవర్‌ను చితకబాదడంతో చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్ జూన్ 29, (ప్రజాస్వరం):** హైదరాబాద్ లో దారుణం వెలుగులోకి వచ్చింది. 10 రూపాయల కోసం ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యాడు. రూ. 10 చెల్లించే విషయంలో ఓ ప్రయాణికుడు తీవ్ర వాగ్వాదం తర్వాత ఆటో డ్రైవర్ ను తీవ్రంగా కొట్టాడు. దీంతో చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ గురువారం ఆసుపత్రిలో మరణించాడు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. పరారీలో ఉన్న గుర్తు తెలియని ప్రయాణికుడిని పట్టుకోవడానికి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.వట్టెపల్లి ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ అన్వర్ (39) జూన్ 12న చార్మినార్ వద్ద ఓ ప్రయాణికుడిని తన ఆటోలో ఎక్కించుకుని షంషీర్ గంజ్ లో దింపాడు. షంషీర్ గంజ్ చేరుకున్న తర్వాత, ప్రయాణీకుడు రూ.10 చెల్లించాడు, అయితే అన్వర్ మరో రూ.10 చెల్లించాలని డిమాండ్ చేశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ప్రయాణికుడు అన్వర్ ను దూషించడమే కాకుండా కనికరం లేకుండా తీవ్రంగా కొట్టాడు. ఇది గమనించిన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో ప్రయాణికుడు అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు అన్వర్ ను సమీపంలోని పోలీస్ స్టేషన్ కు తరలించగా, పోలీసులు అతడిని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అన్వర్ జూన్ 27న మృతి చెందాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత



**అదిలాబాద్, జూన్ 29, (ప్రజాస్వరం) :** ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూ ర్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటీన కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచిం చారు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్లు పలువురు నేతలు సంతాపం ప్రకటించారు.మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను పార్టీ నుంచి టీపీసీసీ సస్పెండ్ చేయ డంతో.. ఆయన కూడా కాంగ్రెస్‌ను కాదనుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన రమేశ్‌రాథోడ్.. బీజేపీలో చేరిపోయారు. రమేష్ రాథోడ్ 2009లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2018లో ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేసి ఓడిపో యారు.షెడ్యూల్ తెగలకు చెందిన రమేష్ రాథోడ్, అట్టడుగు స్థాయి నుంచి రాజకీయ నాయకుడుగా ఎదుగుతూ వచ్చారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. అతను 1999లో ఖానాపూర్ అసెంబ్లీ స్థానం నుండి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. 2006-2009 మధ్య కాలంలో ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన భార్య సుమన్ రాథోడ్ ఖానాపూర్ అసెంబ్లీ స్థానానికి 2009-2014 ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఖానాపూర్ అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు రమేశ్ రాథోడ్. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. జూన్ 2021 లో ఈటెల రాజేందర్ తోపాటు భారతీయ జనతా పార్టీలో చేరారు.రమేష్ రాథోడ్ మృతి పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదిలాబాద్ ఎంపీగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా రమేష్ రాథోడ్ అందించిన సేవలు మరువలేని వన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి రమేష్ రాథోడ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. రమేష్ రాథోడ్ చనిపోయా రంటే నమ్మలేకపోతున్న బండి సంజయ్.. రమేష్ రాథోడ్ కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాథోడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిం చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నని పేర్కొన్నారు.

# డీఎస్ కన్నుమూత



(మొదటి పేజీ తరువాయి)
మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004, 2009 ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా ఉన్నారు. 2004లో తెరాసతో కాంగ్రెస్ పొత్తులో క్రియాశీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో వైఎస్‌తో కలిసి పనిచేశారు.

**సోనియా గాంధీకి విధేయుడిగా**

డీఎస్‌కు ప్రణబ్ ముఖర్జీ తదితర సీనియర్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సోనియా గాంధీకి విధేయునిగా గుర్తింపు ఉంది. జైపాల్ రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డితో మంచి సంబంధాలు ఉన్నాయి. 2013 నుంచి 2015 వరకు శాసనమండలి సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగారు. రెండో సారి ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో అసంతృప్తి చెంది 2015లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి తెరాసలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారుగా పనిచేశారు. 2016 నుంచి 2022 వరకు తెరాస రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో భారాసతో విభేదించి కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరిపి తిరిగి సొంతగూటికి చేరుకున్నారు.

**తండ్రి, గురువు అన్నీ మా నాన్నే..**

'అన్నా అంటే నేనున్నానని.. ఏ ఆపదలో అయినా ఆదుకునే శీనన్న ఇక లేరు. నా తండ్రి, గురువు అన్నీ మా నాన్నే. పోరాడు, భయపడకు అని నేర్పింది ఆయనే. ప్రజలను ప్రేమించి, ప్రజల కొరకే జీవించు అని చెప్పారు. నాన్నా.. నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు.. నాలోనే ఉంటావు'' అని డీఎస్ కుమారుడు అర్వింద్ కన్నీటి పర్యంతమయ్యారు.

**చంద్రబాబు నాయుడు సంతాపం**

ధర్మపురి శ్రీనివాస్ మృతికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న శ్రీనివాస్ మంత్రిగా, ఎంపిగా తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. ఆయన మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు ప్రార్థించారు.

**పొన్నం ప్రభాకర్ సంతాపం**

**కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

డి. శ్రీనివాస్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింపజేసిన కీలక నేతల్లో డి. శ్రీనివాస్ ఒకరు అని స్మరించుకున్నారు. డి శ్రీనివాస్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

**పార్టీకి విశిష్ట సేవలందించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డీ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**డి. శ్రీనివాస్ మరణం బాధాకరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

మాజీమంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ మరణం బాధాకరమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బంజారాహిల్స్ లోని నివాసంలో డి. శ్రీనివాస్ పార్థీవదేహం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్ జూన్ 29, (ప్రజాస్వరం):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, పీసీసీ మాజీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) మృతి పట్ల తెలుగు రాష్ట్రాల సీఎంలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ లో డీఎస్ కీలక పాత్ర పోషించారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం డీఎస్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. డీఎస్ సుదీర్ఘ కాలం రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని.. ఎప్పుడూ హుందాగా రాజకీయాలు చేసేవారని గుర్తు చేసుకున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని పేర్కొన్నారు. డీఎస్ పార్థీవ దేహానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు, పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన పార్థీవదేహానికి నివాళులర్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డీఎస్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీఎస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. డీఎస్ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజా సేవకే అంకితమయ్యారని.. 2004- 2009 వరకూ అసెంబ్లీలో ఆయన ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. డీఎస్ మృతి పట్ల మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో డీఎస్ ట్రబుల్ షూటర్ గా పేరొందారని.. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డీఎస్ పార్థీవ దేహానికి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రిగా, ఎంపీగా డీఎస్ సుదీర్ఘ కాలం సేవలందించారని పేర్కొన్నారు.డీఎస్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. డీఎస్ పార్థీవ దేహాన్ని ఆస్పత్రి నుంచి బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి తరలించి.. మధ్యాహ్నం 2 గంటల వరకూ ప్రజల సందర్శనార్థం ఉంచారు. పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్న డీఎస్ కుమారుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు డీఎస్ భౌతిక కాయాన్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్ తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు




లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న ఎమ్మెల్యే రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 29 (ప్రజాస్వరం):** స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొని లాటరీ పద్ధతిన 466 మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తు న్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని, 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ గ్రహశకల దినోత్సవం




**ఢిల్లీ, జూన్ 29:** అంతర్జాతీయ గ్రహశకల దినోత్సవాన్ని (ఆస్టరాయిడ్) దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 30న నిర్వహిస్తారు. 1908, జూన్ 30న రష్యా సమాఖ్య, సైబీరియాపై తుంగస్కా గ్రహశకలం ప్రభావంకు గుర్తుగా, గ్రహాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంతో ఈ దినోత్సవం జరుపుతారు. ఇటీవలికాలంలో భూమిపై అత్యంత హానికరమైన గ్రహశకలానికి సంబంధించినత సంఘటన ఇది. 1908, జూన్ 30న రష్యాలోని సైబీరియా స్టోనీ తుంగుస్కా న ది సమీపంలోని భూమిని అతిపెద్ద గ్ర హ శ కలం ఢీకొట్టడంతో దాదాపు 2,072 చ .కి.మీ. విస్తీర్ణంలో అటవీ ప్రాంతం నాశ నమైంది. దానికి గుర్తుగా జూన్ 30న అంతర్జాతీయ గ్రహశకల దినోత్సవంగా జరుపుతున్నారు. ఐక్యరాజ్యసమితి తన తీర్మానంలో ప్రతి సంవత్సరం జూన్ 30 న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించింది. గ్రహశకలం దినాన్ని స్టీఫెన్ హాకింగ్, చిత్రనిర్మాత గ్రిగోరిజ్ రిక్టర్స్, బి 612 ఫౌండేషన్ ప్రెసిడెంట్ డానికా రెమి, అపోలో 9 వ్యోమగామి రస్టీ ష్వీకార్ట్, క్వీన్ గిటారిస్ట్ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త బ్రియాన్ మే కలిసి స్థాపించారు. రిచర్డ్ డాకిన్స్, బిల్ నై, పీటర్ గాబ్రియేల్, జిమ్ లోవెల్, అపోలో 11 వ్యోమగామి మైఖేల్ కాలిన్స్, అలెక్సీ లియోనోవ్, బిల్ అండర్స్, కిప్ థోర్న్, లార్డ్ మార్టిన్ రీస్, క్రిస్ హాడ్ఫీల్డ్, రస్టీ ష్వీకార్ట్, బ్రియాన్ కాక్స్ సహా 200 మంది వ్యోమగాములు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, కళాకారులు గ్రహశకల దినోత్సవ ప్రకటనకు సంతకాలు చేశారు. 2014, డిసెంబరు 3న ఈ అంతర్జాతీయ గ్రహశకల దినోత్సవం అధికారికంగా ప్రారంభించబడింది. 2014, ఫిబ్రవరిలో రాక్ బ్యాండ్ క్వీన్ కోసం ఖగోళ భౌతిక శాస్త్రవేత్త, గిటారిస్ట్ బ్రియాన్ మే 51 డిగ్రీ నార్త్ చిత్రానికి దర్శకుడు గ్రిగోరిజ్ రిక్టర్స్ తో కలిసి పనిచేయడం ప్రారంభించాడు. లండన్ పై కల్పిత ఉల్క ప్రభావ సంఘటన ఫలితంగా ఏర్పడిన మానవ పరిస్థితుల నేపథ్యంతో రూపొందించిన ఈ చిత్రానికి బ్రియాన్ మే సంగీతం సమకూర్చాడు. ఈ చిత్రాన్ని 2014 స్టార్ మస్ ఫెస్టివల్ లో ప్రదర్శించిన తరువాత రెమి, ష్వీకార్ట్, రిక్టర్స్, మే కలిసి 2014, అక్టోబరులో ఈ దినోత్సవాన్ని స్థాపించి.. లార్డ్ మార్టిన్ రీస్, రస్టీ ష్వీకార్ట్, ఎడ్, థామస్ జోన్స్, రియాన్ వాట్, బిల్ నై విలేకరుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం లండన్ లోని సైన్స్ మ్యూజియం, కాలిఫోర్నియా అకాడమీ ఆఫ్ సైన్సెస్, న్యూయార్క్, సావో పాలో నుండి ప్రత్యక్షప్రసారం చేయబడింది. 2017 గ్రహశకలం దినోత్సవం రోజున, మైనర్ గ్రహం 248750 ను అంతర్జాతీయ ఖగోళ యూనియన్ అధికారికంగా గ్రహశకలం అని పిలిచింది. ఈ దినోత్సవం రోజున గ్రహశకలాల స్థితిని గమనించి భూమిని, భవిష్యత్ తరాలను ఆయా విపత్తు సంఘటనల నుండి రక్షించడానికి చేయవలసిన కార్యకలాపాల గురించి చర్చలు జరుపుతారు.

# నీట్ వ్యవహారం... సీబీఐ దూకుడు

**పాట్నా, జూన్ 29:** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం.. యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. తమ పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తుంటే.. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి. దీనిపై పార్లమెంట్ లోనూ చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.. సంచలనంగా మారిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసింది.. తాజాగా.. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో జార్ఖండ్ జర్నలిస్ట్ ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.. శనివారం జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేసిన CBI అధికారులు అతన్ని విచారిస్తున్నారు. శుక్రవారం ఝార్ఖండ్ లోని హజారీబాగ్ లో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ను అరెస్టు చేసిన తర్వాత.. జర్నలిస్ట్ ను అదుపులోకి తీసుకున్నారు. హజారీబాగ్ నగరంలో నీట్ పరీక్ష నిర్వహణకు స్థానిక ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎహ్సానుల్ హక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపల్ ఇంతియాజ్ ఆలం ఎన్ టీఏ అబ్జర్వర్, ఒయాసిస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం సమన్వయకర్తగా వ్యవహరించారని.. అధికారులు వెల్లడించారు. వారిద్దరిని పూర్తిస్థాయిలో ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేశారు. ఇదే కేసులో జిల్లాకు చెందిన మరో అయిదుగురిని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా.. జార్ఖండ్ జర్నలిస్ట్ జమాలుద్దీన్ అన్సారీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కేసులో ఇప్పటికే అరెస్టైన హజారీబాగ్ స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఇద్దరు నిందితులకు జర్నలిస్ట్ జమూలుద్దీన్ సహకరించాడని CBI పేర్కొంది.. నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి గుజరాత్ లోని ఏడు చోట్ల CBI సోదాలు నిర్వహించింది.. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో తనిఖీలు చేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఇప్పటివరకూ 6 FIRల నమోదుచేశారు.కాగా.. జూన్ 27న ఈ కేసులో సీబీఐ తొలి అరెస్టు చేసింది . పాట్నాకు చెందిన ఇద్దరు అరెస్టయిన నిందితులు అశుతోష్ కుమార్, మనీష్ కుమార్ ను అరెస్టు చేశారు. పరీక్షకు హాజరైన వారిలో కొందరికి లీక్ అయిన నీట్ ప్రశ్నపత్రం, సమాధానాల కీలను ఇచ్చినట్లు తేలడంతో వారిని అరెస్టు చేశారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి అప్పగిస్తామని విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఒక రోజు తర్వాత జూన్ 23న సీబీఐ ఎఫ్ ఐఆర్ ను నమోదుచేసింది.

# తెలంగాణలో అంతా అమ్మదయానే

హైదరాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :

తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్ని సూపర్ పవర్‌పై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇన్‌చార్జిగా పార్టీ వ్యవహారాలన్నీ ఆమె కనుసన్నల్లో జరుగుతున్నట్లే ప్రభుత్వంలోనూ ఆమె జోక్యం చేసుకోవడంపై స్వపక్షం నుంచే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలో నయా పవర్ సెంటర్‌గా మారిన దీప్‌దాస్ మున్షీ మెప్పు కోసం నేతలంతా పడరాని పాట్లు పడుతున్నారు. ఆమె అనుగ్రహం ఉంటే చాలు పనులన్ని ఇట్టే చక్క బెట్టుకోవచ్చని నేతలు పోటీ పడుతున్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పార్టీ హైకమాండ్ ప్రతీ రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌లను, సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తుంటుంది. ఇలా నియమించిన ఇన్‌చార్జ్‌లే రాష్ట్ర వ్యవహారాలను పార్టీ అధిష్టానానికి చేరవేస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ అధిష్టానానికి ఇన్‌చార్జులే కళ్లు, చెవులు అన్న మాట. ఇన్‌చార్జ్‌లు చెప్పిందే పార్టీ అధిష్టానం వద్ద చెల్లుబాటు అవుతుంది. అందుకే వారికి అంత ప్రియారిటీ ఉంటుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఇన్‌చార్జి అధికారాలు చాలానే ఉంటాయి. పార్టీ వ్యవహారాల విషయంలో ఇన్‌చార్జ్ మాటకే ఎక్కువ విలువ ఉంటుందని టాక్. దీన్ని అదునుగా చేసుకొని తెలంగాణ ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్ని చక్రం తిప్పుతున్నారని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరంగా ఏ పని జరగాలన్నా ఇన్‌చార్జి అనుగ్రహం ఉంటే ఇట్టే జరిగిపోతున్నాయంటున్నారు. పార్టీలో తనకు అనుకూలంగా ఉన్న వారి పనులు చకచక జరిగేలా దీపాదాస్ మున్షీ సహకరిస్తున్నారని, ఆమెకు నచ్చకపోతే కొర్రీలు విధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపికపైనా ఆమె జోక్యం చేసుకున్నారని తెలుస్తోంది. దీప్‌దాస్ మున్షీ మరో పవర్ సెంటర్‌గా మారుతున్నా, రాష్ట్రంలోని ముఖ్యనేతలు సైతం ఏమీ అనలేక మౌనంగా ఉండిపోతున్నారని చెబుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొందరికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారంటే అధిష్టానంలో ఆమె పరపతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అంటున్నారు. ఇక ప్రభుత్వపరంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు సైతం దీపాదాస్ డీల్ చేసి, పరిష్కరించారని అంటున్నారు.

వాస్తవానికి దీపాదాస్ మున్షికి తెలంగాణ ఇన్‌చార్జిగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించలేదు. కేరళ కాంగ్రెస్‌కు కూడా దీప్‌దాస్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా మాణిక్‌రావు ఠాక్రేను తప్పించిన తర్వాత.. దీపాదాస్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి ఆమె కేరళ రాష్ట్రాన్ని పట్టించుకోకుండా.. కేవలం తెలంగాణలోనే మకాం పెట్టారు. జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా ఇల్లు తీసుకొని ఇక్కడే ఉంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన దీప్‌దాస్ మున్షి, ఇప్పుడు ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటుండటంతో పార్టీలోనే విమర్శలను ఎదుర్కొంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రభుత్వం నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని భావించింది. ఆ విషయంలో దీప్‌దాస్ మున్షి జోక్యం చేసుకోవడం వల్ల పదవుల భర్తీ ఇప్పటికీ కొలిక్కి రాలేదంటున్నారు. కేబినేట్ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుడి విషయంలో ఆమె ఆశీస్సులు ఉంటే పనవుతుందని%ఞ% నేతలంతా ఆమె చుట్టే ప్రదర్శనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఓ మంత్రి సైతం ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆశీస్సుల కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కొన్ని వివాదాల్లో చిక్కుకున్న మంత్రి.. అధిష్టానం అండ కోసం ఇన్‌చార్జితో ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. మొత్తం మీద టి.కాంగ్రెస్‌లో ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ఫుల్ పవర్ సెంటర్‌గా మారారన్నదే గాంధీభవన్ టాక్. ఆమె ఆశీస్సులు ఉంటే పనులు చకచక జరుగుతాయనే టాక్‌తో దీప్‌దాస్ మున్షితో పరిచయం పెంచుకోడానికి, ఆమె ఆశీస్సులు పొందడానికి నేతలు పోటీపడుతున్నారు.

## గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి



**భద్రాచలం :** రానున్న వర్షాకాలం దృష్ట్యా గోదావరి నది వరదలపై ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు సీఐ ఎస్ సతీష్ కుమార్ కోరారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి వరద ముంపు ప్రాంతమైన చిన్నరావిగుడం గ్రామస్థులతో శనివారం సమావేశం నిర్వహించారు. గోదావరి వరదలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి వరద ప్రవాహం ఉన్నప్పుడు చేపల వేటకు వెళ్లొద్దని సీఐ సూచించారు.

## అమెరికాలో ఆంధ్రులు...12.30 లక్షలు

వాషింగ్టన్, జూన్ 29 (ప్రజాస్వరం) :

అమెరికాకు వెళ్లేందుకు తెలుగు రాష్ట్రాల యువత ఆసక్తి చూపిస్తున్నారు. చదువులు, ఉద్యోగాల కోసం వారు అమెరికా వెంట పరుగులు పెడుతున్నారు. ఫలితంగా అమెరికాలో తెలుగు భాషకు ఓ పత్యేకమైన స్థానం ఏర్పడుతోంది. అమెరికా ప్రభుత్వం అధికారిక లెక్కల ప్రకారం ప్రస్తుతం అమెరికాలో తెలుగు పాపులర్ లాంగ్వేజస్‌లో ఒకటి. ప్రపంచంలోని అన్ని దేశాల వాళ్లూ నివసించే అమెరికాలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో తెలుగు ఒకటిగా మారింది. అమెరికాలో పాపులర్ లాంగ్వేజెస్‌లో పదకొండో స్థానంలో తెలుగు ఉంది. మొత్తం అమెరికాలో 350 భాషల్ని గుర్తించారు. అమెరికాకు తెలుగు ప్రజల వలస ఎక్కువగా ఉంటోంది. యూఎస్ సెన్సెస్ బ్యూరో డాటా ప్రకారం ప్రస్తుతం అమెరికాలో 12 లక్షల 30 వేల మంది తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్నారు. నిజానికి వీరి సంఖ్య ఏడేళ్ల క్రితం అంటే 2016లో కేవలం 3.2 లక్షలు మాత్రమే. ఏడేళ్లలో ఈ సంఖ్య పన్నెండు లక్షలు దాటిపోయింది. తెలుగు ప్రజలు అత్యధికంగా కాలిఫోర్నియాలో ఉంటున్నారు. ఆ రాష్ట్రంలో రెండు లక్షల మంది తెలుగు మాట్లాడే ప్రజలుంటారు. తర్వాత టెక్సాస్ లో లక్షన్నర మంది, న్యూజెర్సీలో లక్షా పదివేల మంది , ఇలినాయస్ లో 83 వేలు, వర్జీనియాలో 78 వేలు, జార్జియాలో 52 వేల మంది ఉంటున్నారు. ప్రతి ఏడాది పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుంచి చదువుల కోసం అమెరికా వెళ్తున్నారు. వచ్చిన వారిలో 75 శాతం మంది అక్కడే సెటిల్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. డాలస్ నగరంలో ఎక్కడ చూసినా ఇండియన్స్ ముఖ్యంగా తెలుగువాళ్లే కనిపిస్తారు. అక్కడ ఉంటే సొంత రాష్ట్రంలోనే ఉన్నట్లుగా ఉంటుందని ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు. భారత్ నుంచి వస్తున్న విద్యార్థుల్లో అత్యధిక మంది తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉంటున్నారు. అమెరికాలో తెలుగు సినిమాలకు మార్కెట్ అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పుడు ఓ మంచి సినిమా యాభై కోట్ల వసూలు చేస్తోంది అంటే అక్కడ తెలుగు ప్రజలు ఎంత ఎక్కువగా పాతుకుపోయారో అర్థమవుతుంది. చదువుకునేందుకు వచ్చే వారు... తమ కంపెనీల తరపున ప్రాజెక్టుల కోసం వచ్చే వారు.. మళ్లీ తిరిగి ఇండియాకు వెళ్లాలనుకోవడం లేదు. అక్కడే స్థిరపడిపోతున్నారు. పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్న వారు కూడా.. అమెరికాలో సెటిల్ అవ్వాలని అనుకుంటున్నారు. అందుకే తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపించడం లేదు. అయితే ఇటీవలి కాలంలో.. అక్కడ స్థిరపడిన వారు కొంత మంది .. తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారని రిపోర్టులు చెబుతున్నాయి. అయితే వీరి సంఖ్య చాలా స్వల్పం.

## ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు

ఆసిఫాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వరద ఉధృతికి పశువులు కొట్టుకుపోయాయి. కాగజ్ నగర్ మండలం అందవెల్లి సమీపంలోని పెద్దవాగుకు శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఎగువన కురిసిన భారీ వర్షానికి వరద ఉధృతి పెరగ్గా.. పశువులు కొట్టుకుపోయాయి. వాగును దాటే క్రమంలో దాదాపు 50 పశువులు ప్రవాహానికి వాగులో కొట్టుకుపోతూ కనిపించాయి. అయితే, దీన్ని చూసిన పశువులు కాపరి కేకలు వేస్తూ సాయం కోసం అర్థించాడు. అదృష్టవశాత్తు బ్రిడ్జి పిల్లర్ల వద్ద పశువులు ప్రవాహ ఉధృతిని తట్టుకుని ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ తతంగాన్ని స్థానికులు వీడియో తీయడంతో నెట్టింట వైరల్‌గా మారాయి. మరోవైపు, ఇదే ఆసిఫాబాద్ జిల్లా వరద ప్రవాహంలో చేపల కోసం జనం ఎగబడ్డారు. వాంకిడి మండలం నవేదరి గ్రామ చెరువులో భారీ వర్షానికి వరద ఉధృతి పెరిగింది. ఈ క్రమంలో ప్రవాహంలో చేపలు కొట్టుకుపోతుండగా గ్రామస్థులు అక్కడకి చేరుకుని వలలు, వస్త్రాలతో చేపలు పట్టేందుకు ఎగబడ్డారు. పెద్ద పెద్ద చేపలు చిక్కడంతో హర్షం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనుల కోసం మంత్రిని కలిసిన ప్రజాప్రతినిధి

**జనగామ :** హైదరాబాద్ లోని తన నివాసంలో రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జనగాం నియోజకవర్గం దూలిమిట్ట మండలం ఎంపిటిసి సభ్యురాలు ఇస్లావత్ నమ్మకు కల్సి తమ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. శనివారం తమ గ్రామస్తులతో కల్సిన ఆమె కొండాపూర్, హనుమతండ, దుబ్బతండా, రెడ్యానాయక్ తండ, కూటిగల్ గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు అలాగే హనుమతండలో వోల్టేజి ప్రాబ్లం తీర్చేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేయాలన్నారు.

## తెలంగాణలో బ్లాక్ బుక్ సంచలనం

### హాట్ టాపిక్ గా బ్లాక్ బుక్ వార్నింగ్..

కరీంనగర్, జూన్ 29 (ప్రజాస్వరం) :

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ హెచ్చరిక హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ నేతల అవినీతికి వంతపాడుతున్న అధికారులు, అక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నేతలు రాష్ట్రంలో మళ్లీ బ్లాక్ డేస్ తెస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలకు బ్లాక్ బుక్ రాస్తానని ప్రకటించారు కౌశిక్‌రెడ్డి. రామగుండం ఎన్టీపీసీ బూడిద తరలింపులో అక్రమాలపై మంత్రి పొన్నం 100కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపిస్తూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆరోపణలు చేశారు కౌశిక్‌రెడ్డి. ఈ క్రమంలో పొన్నం తప్పు చేయలేదంటే వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. ఈ క్రమంలోనే తాను బ్లాక్ బుక్ రాస్తున్నానని %ఞ%. అందులో తొలి పేరు మంత్రి పొన్నందేనంటూ బుక్‌లో రాసి మీడియాకు ప్రదర్శించారు కూడా%ఞ% అయితే ఇంతకీ ఈ బ్లాక్ బుక్ రాయాలనే ఆలోచన కౌశిక్‌రెడ్డి సొంతంగా తీసుకున్నదా? పార్టీ సూచనలు, ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. తాను రాసే బ్లాక్ బుక్‌లో పేర్లు ఉన్నవారిపై బీఆర్ఎస్ అధికారంలో రాగానే చర్యలు ఉంటాయని కౌశిక్‌రెడ్డి చెప్పడం%ఞ% ఇటు బీఆర్ఎస్‌లోనూ.. అటు కాంగ్రెస్‌లోనూ చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ అధికారంతో పార్టీ తరఫున కౌశిక్‌రెడ్డి ప్రకటన చేస్తారంటూ గులాబీ పార్టీ నేతలే గొణుక్కుంటున్నారు. ఏపీలో టీడీపీ యువనేత లోకేశ్ రెడ్‌బుక్ నుంచి స్ఫూర్తి పొంది%ఞ% కౌశిక్‌రెడ్డి అలాంటి ప్రకటన చేశారా? అంటూ కొందరు ఆరా తీస్తున్నారు. లోకేశ్ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడిగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో పార్టీలో నిర్ణయం తీసుకుని రెడ్‌బుక్ రాశారని%ఞ%. కౌశిక్‌రెడ్డికి పార్టీలో ఏం అధికారం ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. నిన్న గాక మొన్న పార్టీలో చేరి%ఞ% ఈటల రాజేందర్ పుణ్యమా అని ఎమ్మెల్సీ అయిపోయారని%ఞ% కాలం కలిసివచ్చి ఎమ్మెల్యే అయినంత మాత్రాన తనదే పార్టీ అన్నట్లు బ్లాక్ బుక్ రాయడమేంటని ప్రశ్నిస్తున్నారు మరికొందరు నేతలు. కేటీఆర్ లేదా కేసీఆర్ లు ఏమైనా కౌశిక్‌కు ప్రత్యేక అధికారాలిచ్చారా? అంటూ కొంతమంది బీఆర్ఎస్ నేతలే ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై అణచివేతతోపాటు తమ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించడానికి లోకేశ్ రెడ్‌బుక్ రాస్తున్నట్లు చెప్పారు. తన యువగళం పాదయాత్రలో కార్యకర్తల వేదనను చూసి ఆ నిర్ణయం తీసుకున్నారు. కానీ, తెలంగాణలో కౌశిక్‌రెడ్డి సొంత వ్యవహారంలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదారు నెలలకే బ్లాక్‌బుక్ అంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం సరికాదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బూడిద తరలింపులో జిల్లా మంత్రితో వచ్చిన గొడవను%ఞ% పార్టీకి ఆపాదిస్తూ బ్లాక్ బుక్ రాయడానికి కౌశిక్ ఎవరనే చర్చ మొదలైంది. మరోవైపు కౌశిక్ రెడ్డి చేసిన ప్రకటనకు మద్దతుగా ఆ పార్టీలో ఏ నేత మాట్లాడటం లేదు. దీంతో కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ వ్యవహారంతో పార్టీకి ఎటువంటి సంబంధం లేదనే వాదన వినిపిస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు మాజీ మంత్రులు సైతం%ఞ%. కౌశిక్‌రెడ్డి, మంత్రి పొన్నం మధ్య వివాదాన్ని ఓ జిల్లా ఇష్యూగానే పరిగణిస్తున్నట్లు చెబుతున్నారు. అలాంటప్పుడు కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్‌కు ఏ మాత్రం సీరియస్‌నెస్ ఉండదనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఇలాంటి రాతలు, ప్రకటన వల్ల పార్టీ ఇమేజ్ మరింత డామేజ్ అయ్యే అవకాశం కూడా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. లోకేశ్‌తో తనను తాను పోల్చుకోవడం కౌశిక్‌రెడ్డికి అడ్వాంటేజ్ ఏమో గాని%ఞ% బ్లాక్‌బుక్ వంటి ప్రకటనతో సీరియస్ అంశాన్ని నీరుగార్చే అవకాశం ఉంటుందని కొందరు బీఆర్ఎస్ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి కౌశిక్‌రెడ్డి బ్లాక్‌బుక్ నిర్ణయం ఆవేశంగా తీసుకున్నదా? లేక పార్టీ పెద్దలతో నిర్ణయించిన తర్వాతే అలాంటి ప్రకటన చేయాల్సి వచ్చిందా? అన్నది తేలాల్సి వుంది. పార్టీ పరంగా విధాన నిర్ణయాలు తీసుకున్నప్పుడు అగ్ర నేతలో%ఞ% పార్టీలో పెద్ద పదవుల్లో ఉన్న నేతలో ఇలాంటి ప్రకటన చేస్తే బాగుండేదని బీఆర్ఎస్ వర్గాల అభిప్రాయం. మరి ఇలాంటి పరిస్థితుల్లో కౌశిక్‌రెడ్డి బ్లాక్ బుక్ లో ఇంకా ఎవరెవరి పేర్లు రాస్తారు%ఞ% ఈ బ్లాక్ బుక్ లో ఎక్కిన నేతలు, అధికారులపై ఎవరు చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. దీనికి గులాబీ పెద్దలు ఎలాంటి ముగింపు ఇస్తారో చూడాల్సివుంది.

## కాంగ్రెస్ ఖాతాలోకి నల్గొండ డీసీసీబీ

నల్గొండ, జూన్ 29 (ప్రజాస్వరం) :



ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. డీసీసీబీ ఛైర్మన్ గొంగడి మహేందరరెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో ఆయన పదవి కోల్పోవడంతోపాటు డీసీసీబీ ఛైర్మన్ వ్యవహారంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ పార్టీకి చెందిన వారికి ముఖ్య పదవులను కట్టేబట్టే ఆలోచనల్లో ఆ పార్టీ నేతలు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు గెలుచుకున్న కాంగ్రెస్.. డీసీసీబీ పీఠంపై కన్నేసింది. 2021 ఫిబ్రవరిలో జరిగిన నసహకార సంఘాల ఎన్నికల్లో గెలిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్?గా గొంగిడి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. డీసీసీబీలో మొత్తం 21 మంది డైరెక్టర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 19 మందే ఉన్నారు. రిజర్వేషన్ల సభ్యులు లేకపోవడంతో మరో ఇద్దరిని నామినేట్ చేయలేదు. 19 మంది డైరెక్టర్లలో 18 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. మునుగోడు పీఏసీఎస్ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్. ఈ పదవిని తన అనుచరుడికి కట్టబెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భావించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 9 మంది డిసిసిబి డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీబీని తన ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కదిపింది. దీంతో ఈనెల 10వ తేదీన ఛైర్మన్ మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి 14 మంది డైరెక్టర్లు నోటీసులు ఇచ్చారు. డీసీసీబీ ఛైర్మన్ పదవిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆశిస్తున్నారు. 19 మందిలో 15 మంది డైరెక్టర్ల మద్దతు కూడగట్టిన శ్రీనివాస్ రెడ్డి క్యాంపుకు తీసుకెళ్లారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. 14 మంది డైరెక్టర్లు క్యాంపు నుంచి నేరుగా కార్యాలయానికి వచ్చారు. అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్?కు ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డితో పాటు మరో ముగ్గురు బిఆర్ఎస్ డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా పదిమంది కాంగ్రెస్ డైరెక్టర్లతో పాటు బీఆర్ఎస్?కు చెందిన ఐదుగురు డైరెక్టర్లు కూడా మద్దతు ఇచ్చారు. దీంతో ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆయన డీసీసీబీ ఛైర్మన్ పదవిని కోల్పోయారు. ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో తాత్కాలిక ఛైర్మన్?గా బాధ్యతలను వైస్ ఛైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి చేపట్టారు. డీసీసీబీ నూతన ఛైర్మన్ ఎన్నికను జూన్ 1న నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఛైర్మన్ రేసులో ఉన్నారు. కుంభం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో 15 మంది డైరెక్టర్లను 17 రోజులుగా క్యాంపు నిర్వహించి నేరుగా ఓటింగ్ పిలుచుకుని వచ్చారు. జూలై 1న జరిగే ఎన్నికలో కుంభం శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్?గా ఎన్నిక లాంచనం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో నల్లగొండ డీసీసీబీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకోనుంది.

## అప్పులా...ఆగండి... ఆగండి...

హైదరాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :

పాలన గాడిలో పెట్టే పనిలో రేవంత్ సర్కార్ ఉంది. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్న అతి పెద్ద సమస్య రుణ మాఫీ. ఆ తర్వాత ఆరు హామీలు నెరవేర్చేందుకు సమకూరవలసిన డబ్బు. ఇవన్నీ పక్కనపెడితే గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కు తిప్పలుగా తయారవుతున్నాయి. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం అప్పులు, జీతాల చెల్లింపులకే పోతోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులకు నెల నెలా వడ్డీలు కట్టవలసిన దుస్థితి ఏర్పడింది. యావరేజ్ న చూస్తే రోజుకు రూ.207 కోట్లు కేవలం వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సంక్షే పథకాలను అమలు చేసేదెలా? అన్నదే రేవంత్ సర్కార్ ను వేధిస్తున్న సమస్య, రేవంత్ సర్కార్ కేలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా అప్పులు ఇష్టారీతిన చేయొద్దనే నిర్ణయం తీసుకుంది. నెలకు కేవలం తెచ్చిన అప్పులకు కట్టే వడ్డీ రూ.6 వేల కోట్లకు పైగానే అని స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అధికారులు చెబుతున్నారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు ఎలాగోలా తిప్పలు పడి కడుతుంటే పదే పదే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్ ను రెచ్చగొట్టి ఇరుకున పెడుతున్నారు. రుణమాఫీ డెడ్ లైన్ అందులో భాగమే. ఇలాంటి డెడ్ లైన్స్ రెచ్చగొట్టి పెట్టించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరి సలపకుండా చేయడమే అని రాజకీయ విమర్శకులు సైతం బీఆర్ఎస్ ఎత్తుగడలను ఎండగడుతున్నారు. ఇప్పటి దాకా రేవంత్ సర్కార్ ప్రయోపయోగ నిర్మాణాలు, పథకాలు తదితర పనులకు గాను దాదాపు రూ.7 వేల కోట్ల మూలధన వ్యయంగా ఖర్చు చేసింది. గత సర్కార్ ఇష్టారీతిన చేసినట్లుగా గాక ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రేవంత్ సర్కార్ రాష్ట్ర ఆర్థిక శాఖకు సూచనలు ఇచ్చారని తెలుస్తోంది. బడ్జెట్ లిమిట్స్ కు లోబడి మార్కెట్ రుణాలు తీసుకుని బడ్జెట్, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని రేవంత్ సర్కార్ పాటిస్తోంది. పైగా గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే అప్పులు తగ్గుముఖం పట్టేలా చేశారు రేవంత్ . గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగినందున రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జీఎస్డీపీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తక్కువ అప్పులు చేయటం కొత్త మార్పునకు సంకేతం. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ వడ్డీలు చెల్లించింది. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చెల్లింపులు చేసింది ఎక్కువగా ఉండటం రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణాల మాఫీకి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర నిర్ణయం తీసుకుంది. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. భారీ నిధులతో కూడుకున్న పనులే. వీటన్నింటికీ మించి ప్రతి నెలా మొదటి అయిదు రోజుల్లోనే ఉద్యోగులకు జీతాలను పంపిణీ చేసే ప్రక్రియను పునరుద్ధరించిన తీరు రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు సాక్ష్యం. గత ప్రభుత్వం బడ్జెట్లో చూపించకుండా గుట్టుగా లోన్లు తెచ్చినట్లు కాకుండా.. రిజర్వు బ్యాంకు నుంచే బహిరంగంగానే మార్కెట్ రుణాలు తీసుకుంది. వీటిలో ఒక్క రూపాయి కూడా నిరర్థకంగా ఖర్చు చేయలేదు. తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారం తగ్గించుకుంటూ వస్తోంది. . కాగా ఇప్పటిదాకా తెచ్చిన అప్పులన్నీ 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ. 59 వేల 625 కోట్ల కేటాయింపులనుంచే కావడం గమనార్హం. ఇదే విషయాన్ని అసెంబ్లీలో సైతం ప్రకటిచింది కాంగ్రెస్ సర్కార్.

# వైసీపీ అలా ఎందుకు...



**విజయవాడ, జూన్ 29 (ప్రజాస్వరం) :**

లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు తమ మద్దదు బీజేపీకే అని ప్రకటించడం దేశవ్యాప్త రాజకీయాల్లో కలకలానికి కారణం అయింది. ఎందుకంటే ఎన్డీఏ కూటమిలో టీడీపీ, జనసేన ఉన్నాయి. ఆ రెండు పార్టీలతో కలిసి వైసీపీని భారీ తేడాతో ఓడించాయి. అంతకు ముందు ఐదేళ్ల పాటు బీజేపీకి జగన్మోహన్ రెడ్డి బేషరతు మద్దతు ఇచ్చారు. ఎలాంటి బిల్లు అయినా పార్లమెంట్ లో డిమాండ్లు పెట్టకుండా అడిగినా అడగకపోయినా సపోర్టు చేశారు. అందుకే తమకు వ్యతిరేకంగా బీజేపీ వెళ్లదని అనుకున్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నప్పుడు జగన్మోహన్ రెడ్డి స్వయంగా ప్రధాని మోదీని కలిసి తాము ఎప్పటిలాగా మద్దతుగా ఉంటామని టీడీపీ, జనసేనతో కలవొద్దని కోరినట్లుగా ప్రచారం కూడా జరిగింది. కానీ టీడీపీ, జనసేనతో బీజేపీ కలిసిపోయింది. ఇలాంటి సందర్భంలో వైసీపీ బీజేపీని వ్యతిరికించాల్సింది. కానీ వైసీపీ అధినేత జగన్‌కు మరో ఆప్షన్ లేదన్నట్లుగా బీజేపీకే మద్దతుగా ఉంటున్నారు. తాను బద్దశత్రువులుగా భావించే టీడీపీ,జనసేన ఉన్న కూటమి అభ్యర్థికే ఏ మాత్రం ఆలోచించకుండా మద్దతు తెలిపారంటే జగన్ ఉన్న అనివార్య పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. కొత్త లోక్ సభ ఏర్పడింది. స్పీకర్ ఎన్నిక జరిగింది. ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పోస్టు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో బరిలో ఉండాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అభ్యర్థిని కూడా ఖరారు చేశారు. కాంగ్రెస్ తరపున కేరళ ఎంపీ కే.సురేష్ నామినేషన్ వేశారు. అంతే అన్ని పార్టీలు విప్ జారీ చేయడం ప్రారంభించాయి. ఎన్డీఏ కూటమిలో ఉన్న టీడీపీ, జనసేన విప్ జారీ చేసి.. ఓటింగ్ ఎలా చేయాలో శిక్షణ కూడా ఇచ్చాయి. అయితే నలుగురు ఎంపీలు ఉన్న వైసీపీకి ఇక్కడే సమస్య ఎదురయింది. తాము ఓటింగ్ కు దూరంగా ఉండాలా లేకపోతే బీజేపీ అభ్యర్థికి మద్దతివ్వాలా అని ఆలోచించారు. కానీ బీజేపీకి దూరమయ్యామని భావిస్తే... కాంగ్రెస్ కు దగ్గరవుతున్నామన్న అభిప్రాయం ఏర్పడుతుంది. అందుకే బీజేపీకే మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారు. మీడియాకు సమాచారం ఇచ్చారు. తమను బీజేపీ నేతలు అడిగారని.. తాము మద్దతిచ్చేందుకు అంగీకరించామని చెప్పారు. ఇది రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. బీజేపీకి కూటమికి మరో నలుగురు ఎంపీల మద్దతు పెరిగినట్లయిందని ఖరారు చేశారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారరో ఉంటే ఆ పార్టీకి వైసీపీ మద్దతివ్వక తప్పని పరిస్థితి. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్న అనివార్య పరిస్థితి అది. ఆయనపై సీబీఐ, ఈడీ కేసులు ఉన్నాయి. వాటి విచారణ కోర్టుల్లో ఉంది. పన్నెండేళ్లుగా ట్రయల్ కు రాని కేసులన్న విమర్శలు వస్తున్నాయి. అదే సమయంలో వైఎస్ వివేకా హత్య కేసు కూడా ఉంది. అధికారంలో ఉండటం వల్ల అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా అతి కష్టం మీద కాపాడగలిగారు. ఇప్పుడు బీజేపీకి వ్యతిరేంగా వెళ్తున్నామన్న సంకేతాలు వస్తే పరిస్థితులు ఒక్కసారిగా తిరగబడతాయి. బీజేపీ కనీస మెర్సీ చూపించదన్న సంకేతాలు ఉన్నాయి. అందుకే జగన్మోహన్ రెడ్డి నైతికత.. అనైతికత అనేదాని గురించి ఆలోచించకుండా.. వెంటనే బీజేపీకి మద్దతు పలికేశారు. లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఓటింగ్ వరకూ వెళ్లలేదు. మూజువాణి ఓటుతో ముగిసిపోయింది. బీజేపీకి మద్దతుగా పార్లమెంట్ లో ఓటు వేయాల్సిన అవకాశం రాలేదు. అనవసరంగా ముందే బీజేపీకి మద్దతు ఇచ్చామని ప్రకటించడం ద్వారా తాము బీజేపీ వైపు ఉన్నామన్న సంకేతాలను బహిరంగంగా పంపినట్లయింది.. అంతేనా.. స్పీకర్ ఎన్నిక జరగగానే .. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా స్పీకర్ ను చెయిర్ వద్దకు తీసుకెళ్లారు. ఇది వైసీపీని మరింత ఇబ్బంది పెట్టింది. ఎందుకంటే అసెంబ్లీలో జగన్ స్పీకర్ ఎన్నిక ప్రక్రియలో పాలు పంచుకోలేదు. ఇది కూడా ప్రజల్లో చర్చనీయాంశం అయింది. ఓ వైపు టీడీపీ, జనసేనతో కలిసిన కూటమికి స్పీకర్ ఎన్నికలో మద్దతివ్వడం .. కనీసం బాయ్ కాట్ చేయలేని నిస్సహాయతతో ఉండటం ప్రజల్ని కూడా విస్మయానికి గురి చేసింది. రాజ్యసభలో ఇప్పటికీ వైసీపీకి పదకొండు మంది సభ్యులు ఉన్నారు. వారంతా ఇక చెప్పాల్సిన పని లేకుండా బీజేపీకే మద్దతుగా ఉంటారు. అంటే.. టీడీపీ, జనసేనతో కలిసిన బీజేపీకి వ్యతిరేకంగా వెళ్లేందుకు వైసీపీ సిద్ధంగా లేదన్నమాట.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో టీడీపీకి కీలక పాత్ర, బీజేపీ తర్వాత అతి పెద్ద పార్టీ. టీడీపీని శత్రువులా చూసేది వైసీపీ. ఐదేళ్ల కాలంలో టీడీపీని వైసీపీ అధినేత జగన్ ఎంత టార్చర్ పెట్టారో చెప్పాల్సిన పని లేదు. అంతకు మించి చూపించాలని టీడీపీ హైకమాండ్ పై క్యాడర్ ఒత్తిడి ఉంటుంది. ఇలాంటి సమయంలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాల గురించి విచారణలు చేయక తప్పదు. ఒక్క డిజిటల్ కార్పొరేషన్ పేరుతోనే పద్దెనిమిది వందల కోట్ల రూపాయల స్కాం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. వీటన్నింటిపై విచారణ చేస్తే.. జగన్ సహా అనేక మందికి అరెస్టు ముప్పు ఉంటుంది. సీబీఐ, ఈడీ కేసులకు ఇవి అదనం అవుతాయి. అయితే బీజేపీకి సపోర్టుగా ఉంటున్నందున బీజేపీ కాపాడుతుందని.. వైసీపీ నేతలు గట్టి నమ్మకంతో ఉన్నారని అందుకే సపోర్టు అడగకపోయినా ప్రకటిస్తున్నారని చెబుతున్నారు. భవిష్యత్ రాజకీయాలు ఎలా ఉంటాయో కానీ.. వైసీపీ అధినేత జగన్ మాత్రం.. ఢిల్లీలో ఎవరు అధికారంలో ఉంటే వారికి దాసోహం అంటారన్న భావన మాత్రం పెరుగుతోంది.

## పన్నుల భారం తగ్గించేందుకు కృషి





**పద్దెపల్లి :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలపై పన్నుల భారం తగ్గించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తోపాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల నేతల ఆశలపై నీళ్లు

**హైదరాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

తెలంగాణ మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కేవలం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్నాయి. అంతే కాదు పదేళ్లుగా పార్టీ కోసం పోరాడి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం ఆరాటంగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారందరికీ పార్టీ అధినాయకత్వం లోక్ సభ ఎన్నికల డెడ్ లైన్ పెట్టింది. మంచి ఫలితాలు సాధిస్తే మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని ఆశ కల్పించారు. దీంతో అందరూ శ్రమపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న సామల కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా దగ్గరుండి గెలిపించుకుని వచ్చారు. మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన గట్టిగా పట్టుబడుతున్నారు. ఇలాంటి ఆశావహులంతా ఆశగా ఎదురు చూస్తున్న వేళ రేవంత్ రెడ్డి ఢిల్లీలో అసలు విషయం చల్లగా చెప్పారు. అసలు మంత్రివర్గంలో ఖాళీలు లేవని తేల్చేశారు. ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విస్తృత చర్చ జరుగుతోంది. తెలంగాణలో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 119. ఇందులో పదిహేను శాతం మందికి మాత్రమే మంత్రులుగా ఉండేందుకు అవకాశం ఉంది. అంటే ముఖ్యమంత్రి సహా పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మరో పదకొండు మంది ప్రమాణం చేశారు. అంటే పన్నెండు మంది ప్రమాణం చేశారు. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. సామాజికవర్గాల ప్రకారం చూస్తే పన్నెండు మందిలో ముఖ్యమంత్రితో సహా నలుగురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పొందారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ ఆలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల



శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే...బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ...సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్‌లో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి...కేబినెట్‌లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. దీంతో పార్టీలో చేరిన దానం నాగేందర్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి.

మంత్రి పదవుల కోసం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ పైనా తీవ్ర ఒత్తిడి ఉంది. కనీసం నాలుగైదు స్థానాలను భర్తీ చేసి ఒక్క దాన్ని ఖాళీగా ఉంచాలనుకున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ వద్దకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. కొత్తగా చేర్చుకున్న వారిలో ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారని భావిస్తున్నారు. అయితే హైకమాండ్ దీనికి అంగీకరించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి పదవుల విషయంలో తమ సిఫారసులు చూడాలని భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వాళ్లు కూడా కొన్ని పేర్లను హైకమాండ్ కు ఇచ్చారు. ఆ పేర్లు.. రేవంత్ రెడ్డి ఇచ్చిన పేర్లు వేర్వేరు. వాటిలో పేర్లను ఖరారు చేస్తే వర్గ పోరాటం మరింత పెరుగుతుందన్న ఆందోళనతో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయానికి రావాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర నేతలకు సహాలిచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకోవడమే కాదు.. వారికి మంత్రి పదవులు కూడా ఇతే పార్టీలో తిరుగుబాటు వస్తుందని.. పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ సహజంగానే వినిపిస్తోంది. అదే సమయంలో భర్తీచేయాల్సిన పదవులు ఆరే ఉన్నాయి. కానీ ఆశించేవారు అంత కంటే ఎక్కువ ఉన్నారు. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వకపోయినా మిగిలిన వాళ్లు అసంతృప్తికి గురవుతారు. మామూలుగా అయితే పార్టీని నమ్ముకున్న వారికి పదవులు ఇచ్చి.. సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఎలాగోలా సర్ది చెప్పుకుని రేవంత్ బయటపడేవారు. కానీ బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రయోగించి బీఆర్ఎస్ పార్టీ నేతల్ని చేర్చుకుంటూండటంతో కొత్త తలనొప్పులు వస్తున్నాయి. హైదరాబాద్ కు మంత్రి ఉండాలంటే.. ఇప్పుడు దానం నాగేందర్ తో ప్రమాణం చేయించాలి. ఎంపీగా ఓడిపోతే ఆయనకు పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్న ప్రచారం ముందు నుంచీ జరుగుతోంది. ఆయనకు పదవి ఇస్తే ఇతర కాంగ్రెస్ నేతలు ఫైర్ అవుతారు. అలాగే మరికొంత మందినేతల చేరికపైనా పార్టీలో అసంతృప్తి ఉంది. అన్నీ కలిపి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా మారుతూండటంతోనే ఆయన మంత్రివర్గ విస్తరణ విషయాన్ని తాత్కలికంగా పక్కకు పెట్టేశారని అంటున్నారు. అయితే.. ఈ పదవుల కోసం ఎప్పుడూ ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. రేవంత్ పరిష్కరిం చుకోలేని సమస్యగా దీన్ని పక్కన పెట్టేస్తే అంతకంతకూ పెరుగుతూనే ఉంటుందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

## అమర్ నాథ్ యాత్ర ప్రారంభం

**న్యూఢిల్లీ, జూన్ 29 (ప్రజాస్వరం) :**

అమర్నాథ్ పుణ్యక్షేత్ర వార్షిక యాత్ర శనివారం ప్రారంభం అయింది. 52 రోజులపాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 19తో ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 4,603 మంది యాత్రికులు కశ్మీర్కు చేరుకున్నారు. వారంతా జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంపు నుంచి పయనమయ్యారు. ఇటీవల జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. సాయుధ బలగాలతోపాటు సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిత్యం పర్యవేక్షిస్తున్నారు.



# పట్నాయక్ ఎఫెక్ట్....

### బీజేపీకి మద్దతుగా వైసీపీ...

**నెల్లూరు, జూన్ 29 (ప్రజాస్వరం) :**



కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో మిత్రపక్షాలపై ఆధారపడి పని చేయాల్సి ఉంది. ప్రధానంగా లోక్‌సభలో టీడీపీ, జేడీయూల మద్దతుతోనే మోదీ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇద్దరు సీనియర్ నేతలు... ఒకరు నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు కాగా, మరొకరు సీనియర్ నేత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లు. ఇద్దరి చేతుల్లోనే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం భవితవ్యం ఆధారపడి ఉంది. ఇది లోక్‌సభలో పరిస్థితి. కానీ రాజ్యసభలో అయితే ఇందుకు సీన్ రివర్స్ లో ఉంది. అక్కడ వైసీపీ అవసరం బీజేపీ కేంద్రనాయకత్వానికి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. మొన్నటి వరకూ బిజూ జనతా దళ్ నేత నవీన్ పట్నాయక్ బీజేపీ ప్రభుత్వానికి సహకరించేవారు. బయట నుంచి మద్దతిచ్చేవారు. వైసీపీ తరహాలోనే బీజేడీ కూడా అన్ని బిల్లులకు రాజ్యసభలో మద్దతిస్తూ వస్తుంది. దీంతో మొన్నటి వరకూ ఇటు వైసీపీ, బీజేడీ వంటి పార్టీల మద్దతుతో రాజ్యసభలో అధికార బీజేపీ బిల్లులను ఆమోదించుకుంటూ వచ్చింది. ఎలాంటి ఇబ్బందులు పదేళ్ల పాటు ఎదురు కాలేదు. కానీ ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ రివర్స్ అయ్యారు. రాజ్యసభలో ప్రజల పక్షాన పోరాడాలని తమ పార్టీ సభ్యులకు పిలుపు నిచ్చారు. బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని ఆయన సిద్ధమయ్యారు. రాజ్యసభలో బిజూ జనతా దళ్ కు 9 మంది సభ్యులున్నారు. ఇది పెద్ద సంఖ్య. నవీన్ పట్నాయక్ రివర్స్ నిర్ణయంతో ఇప్పుడు బీజేపీ చూపు వైసీపీపై పడిందని అంటున్నారు. రాజ్యసభలో వైసీపీకి పదకొండు మంది సభ్యులున్నారు. 2026 వరకూ ఎవరూ పదవీ విరమణ చేసే పరిస్థితి లేదు. అదే సమయంలో ఎన్డీఏలో కూటమిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి రాజ్యసభలో ఒక్క సభ్యుడు కూడా లేరు. దీంతో వైసీపీ పై ఆధారపడాల్సిన పరిస్థితి బీజేపీకి ఏర్పడింది. ఏమాత్రం కాదన్నా జగన్ అడ్డం తిరిగితే బిల్లులు ఆమోదం పొందడం అసాధ్యమవుతాయి. పెద్దల సభలో బీజేపీకి మెజారిటీ రావాలంటే ఇప్పట్లో సాధ్యం కాదు. అప్పటి వరకూ ఇతర పార్టీల మద్దతుతోనే బిల్లులను ఆమోదం పొందాల్సి ఉంటుంది. అంతే తప్ప వైసీపీని దూరం చూసుకునే పరిస్థితి లేదు. బిజూ జనతాదళ్ అంటే రాష్ట్రంలో అక్కడ బీజేపీ అధికారంలోకి రావడంతో పాటుగా, ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విమర్శలతోనే నవీన్ పట్నాయక్ బీజేపీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని పార్టీలు బీజేపీకి మద్దతు ప్రకటించాల్సి వచ్చేవి. నాడు బీజేపీకి లోక్‌సభలో బలం ఉండటంతో పాటు కాంగ్రెస్ బలహీనంగా ఉందని భావించి అన్ని పార్టీలూ బీజేపీకి సలాం కొట్టాయి. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని పార్టీలతో సఖ్యతగా తాను ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. టీడీపీ, జనసేనలు ఎటూ తమ కూటమిలో సభ్యులుగా ఉన్నప్పటికీ వాటిని జాగ్రత్తగా హ్యాండిల్ చేయాలి. అలాగే జగన్ పార్టీ అవసరం రాజ్యసభలో ఉండటంతో వైసీపీని కూడా బీజేపీ నిర్లక్ష్యం చేయడం తగదు. ఇక బీజేపీ ముందు ఉన్న ఒకే ఆప్షన్ ఏంటంటే.. రాజ్యసభ సభ్యులను అవసరమైనంత మేరకు తన పార్టీలోకి లాగేసుకోవడం. అది ఎంతవరకూ సాధ్యమన్నది మాత్రం చెప్పలేని పరిస్థితుల్లో జగన్ ను మాత్రం కమలం పార్టీ వదులుకోలేని పరిస్థితులే ప్రస్తుతం నెలకొన్నాయన్నది వాస్తవం.

# నీరు ఏదీ... నాట్లు ఎక్కడ...

**కాకినాడ, జూన్ 29 (ప్రజాస్వరం) :**



రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయానికి ముందే రాష్ట్రాలలోకి ప్రవేశించిన ప్పటికీ వర్షాలు సమృద్ధిగా పడటం లేదు. జూన్, జులై నెలలో కూడా ఇలాగే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తుఫానులు వస్తే తప్ప భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలు లేవన్నది వాతావరణ శాఖ చెబుతున్న మాట. ఇది అన్నదాతలకు ఆందోళనకు కలిగించే విషయం. ప్రాజెక్టులకు నీరు వచ్చి చేరడం లేదు. సాగుచేద్దామంటే ధైర్యంచాలడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పడు తలెత్తాయని రెండు తెలుగు రాష్ట్రాలలో రైతులు ఆవేదన చెందుతున్నారునిజానికి ఏటా జూన్, జులై నాటికి భారీ వర్షాలు కురిసి జలకళను ప్రాజెక్టులు సంతరించుకుంటాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల కింద సాగయ్యే లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందాలంటే భారీ వర్షాలు పడి ప్రాజెక్టులు నిండాల్సిందే. కొన్ని సార్లు గేట్లు ఎత్తి నీటిని సముద్రంలోకి వదిలేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఈ ఏడాది మాత్రం ప్రకృతి కోపించిందనే అనుకోవాలి. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులలో నీరు తగినంతగా లేకపోవడంతో సాగు నీటికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జులై నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావాల్సి ఉంది. అందుకోసం దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేసుకోవాల్సిన సమయంలో నీరులేకపోవడంతో అధికారులు కూడా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గత నలభై ఏళ్లలో కృష్ణా నదిలో ఇంత తక్కువ నీరు ఎప్పుడూ లేదంటున్నారు. నీరు ఈ ఏడాది అందడం కష్టమేనని చెబుతున్నారు. ఆగస్టు నెల నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ అప్పటికి ఏంజరుగుతుందోనన్న టెన్షన్ రైతుల్లో ఉంది. దుక్కులు దున్ని నాట్లు వేసుకుంటే నష్ట పోతామని ఆందోళన చెందుతున్నారు. అనేక ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడంతో సమయానికి నీరు అందుతుందా? లేదా? అన్న టెన్షన్ మొదలయింది. అదే సమయంలో వర్షాలు కూడా చిరుజల్లులు పడి వెళుతున్నాయి. ఇది తమకు ఎంత మేరకు ఉపయోగపడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరుణుడు కరుణించి భారీ వర్షాలు కురిస్తే తప్ప జలాశయాలు నిండవు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడితేనే కింద ఉన్న జలాశయాలకు నీరు చేరదు. మరి ఈ ఏడాది సాగు పై అనుమానపు మేఘాలు అలుముకున్నాయి. కేంద్ర ప్రభుత్వం తన రెండో కేబినెట్ లో రైతులకు ఉపయోగకరమైన నిర్ణయాలను తీసుకుంది. మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోదీ ప్రభుత్వం తొలి సంతకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదలపైనే సంతకం చేశారు. ఇరవై వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. తాజాగా జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలోనూ రైతులకు ఉపయోగకరమైన నిర్ణయాలను తీసుకున్నారు. 14 రకాల పంటలకు... వరి, రాగి, మొక్కజొన్న, పత్తితో సహా పధ్నాలుగు పంటలకు కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తస్నీకున్నారు. దీంతో క్వింటా వరి ధర 2,300 రూపాయలకు చేరింది. పంటల ఉత్పత్తి కన్నా 1.5 రెట్లు కనీస మద్దతు ధరను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. నూనెగింజలు, పప్పు ధాన్యాలకు కూడా మద్దతు ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# కనిపించని సజ్జల



గుంటూరు, జూన్ 29 (ప్రజాస్వరం) :

సజ్జల రామకృష్ణారెడ్డి ఏమయ్యారు? ఎక్కడున్నారు? గతంలో వైసీపీ పాలసీలపై పరిగెత్తి మరీ ప్రెస్‌మీట్లు పెట్టిన సజ్జల ఎందుకు కనిపించడం లేదు? ఏపీ రాజకీయాల్లో ఇవే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొడాలి నాని, పేర్నినాని, రోజా, అమర్నాథ్, అంబటి రాంబాబు లాంటివారు గతంలో వైసీపీ తరుపున ప్రెస్‌మీట్లు పెట్టేవారు. అయితే, వీరంతా కేవలం పవన్, చంద్రబాబు, లోకేష్ ను తిట్టడానికే పరిమితం అయ్యేవారు. పాలసీలపై మాట్లాడటానికి మాత్రం వీళ్లు దూరంగా ఉండేవారు. వీరంతా జగన్ కేబినెట్‌లో మంత్రులుగా చేసినప్పటికీ.. వారి శాఖలకు సంబంధించిన పాలసీ వ్యవహారాలపై మాత్రం సజ్జల రామకృష్ణరెడ్డి మాత్రమే మాట్లాడేవారు. పార్టీ, ప్రభుత్వ విధివిధానాలు ఆయనే చెప్పేవారు.కానీ.. అధికారం చేతులు మారిన తర్వాత సజ్జల కనిపించడం లేదు. పార్టీకి సంబంధించిన అంశాలు కూడా మాట్లాడం లేదు. జగన్‌కు ప్రతిపక్ష హోదా, కాంగ్రెస్‌లో వైసీపీ విలీనం లాంటి వార్తలపై కూడా ఆయన స్పందించడం లేదు. ఇలాంటి కీలకమైన అంశాలపై పేర్ని నాని మొన్న ప్రెస్‌మీట్ పెట్టారు. దీంతో.. జగన్ ప్రియారిటీలను మార్చుకున్నారా? సజ్జలను దూరం పెట్టారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సజ్జల వలనే ఓడిపోయామనే ప్రచారాన్ని జగన్ కూడా నమ్మారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.వైసీపీ ఓటమికి కారణమేంటని ప్రశ్నిస్తే సొంత పార్టీ వాళ్లు కూడా చెప్పే మొదటి పేరు సజ్జల రామకృష్ణారెడ్డి. గ్రౌండ్ లెవెల్ వాస్తవాలను జగన్‌కు తెలియకుండా సజ్జల ఓ సైంధవుడిలా వ్యవహించారని ఇంటా బయటా వినిపిస్తున్న మాట. ఎన్నికలకు ముందే ఈ విషయం చాలా మంది వైసీపీ నాయకులు చెప్పినా.. జగన్ వినలేదు. సజ్జలపై తీవ్రమైన ఆరోపణలు చేసి కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రాంనారాయణ రెడ్డి లాంటి వారు బయటకు వచ్చారు. అప్పుడు జగన్ తన మంత్రులు, ఎమ్మెల్యేలతో శ్రీధర్ రెడ్డి, ఆనం రాంనారాయణ రెడ్డి లాంటివారిపై మాటల దాడి చేయించారు.అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా చాలా మంది వైసీపీ నేతలు సజ్జలవైపే చూపిస్తున్నారు. మొన్నటికి మొన్న గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కూడా సజ్జలపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గ్రౌండ్ విషయాలు తమ అధినేతకు తెలియకుండా సజ్జల చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ కు కలిసేందుకు కూడా అవకాశం లేకుండా ఓ గోడలా సజ్జల అడ్డంగా ఉన్నారని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మంత్రులు మితిమీరి మాట్లాడినా.. అడ్డుకోవాల్సిన సజ్జల వారిని ప్రోత్సహించారని అన్నారు. అందుకే వైసీపీ ఇంత ఘోరంగా ఓడిపోయిందని చెప్పారు. అయితే.. ఇది ఒక్క కాసు మహేష్ రెడ్డికే పరిమితం కాలేదు.పార్టీలో నేతలంగా పరోక్షంగానో.. ప్రత్యక్షంగానో ఓటమికి ప్రధాన కారణం సజ్జల అని అంటున్నారు. అయితే కొంతమంది ధైర్యంగా వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది లోలోపల గుసగుసలాడుతున్నారు. పార్టీలోనే కాకుండా ప్రత్యర్థులు కూడా సజ్జల తీరుపై చాలా ఏళ్లుగా విమర్శలు చేస్తూనే వస్తున్నారు. పేరుకే జగన్ కేబినెట్‌లో మంత్రులున్నారే కానీ.. వారి వ్యవహారాలన్నీ సజ్జలే చూస్తున్నారని ప్రత్యర్థులు విమర్శలు చేస్తూ వచ్చేవారు. కానీ, జగన్ మాత్రం ఇవన్నీ రాజకీయ విమర్శలకుగానే చూశారు తప్పా.. అందులో నిజమెంత ఉందో తెలుసుకోలేకపోయారు. చివరికి ఓటమి తర్వాత ఆయనకు తత్వం బోధపడిందని అంటున్నారు. అందుకే సజ్జలను పక్కన పెట్టారని చెబుతున్నారు.అయితే.. మరో వర్సెన్ కూడా వినిపిస్తోంది. ఎవరో ఏదో చెబితే వినే తత్వం జగన్ ది కాదని అంటున్నారు. నిజంగానే ప్రత్యర్థులో, పార్టీ నేతలో చెప్తే వినే పరిస్థితుల్లో జగన్ ఉంటే ఈ స్థాయి ఓటమిని మూటకట్టుకునే వారు కాదనే వాదనలు కూడా ఉన్నాయి. కానీ, సజ్జలను జగన్ పక్కన పెట్టడం కాదని.. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత సైలంట్‌గా సజ్జలే సైడ్ అయ్యారని వైసీపీ నేతల్లో ఓ వర్గం చెబుతోంది. అందులో భాగంగానే తన కొడుకు సజ్జల భార్గవ్ రెడ్డిని కూడా సోషల్ మీడియా బాధ్యతలను నుంచి తప్పించారనే ప్రచారం జరుగుతోంది. ఈ వాదనల్లో నిజం ఏదైనా.. సజ్జల, జగన్ మధ్య కాస్త గ్యాప్ పెరిగిందన్నది వాస్తవంగా తెలుస్తోంది.

## జగన్ కేరాఫ్ బెంగళూరు ప్యాలెస్



అనంతపురం, జూన్ 29 (ప్రజాస్వరం) :

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. ఏపీ మాజీ సీఎం. మొన్నటి వరకు తాడేపల్లిలో ఉండేది ఆయన నివాసం. ప్రస్తుతం ఆయన కేరాఫ్ అడ్రస్ మాత్రం బెంగళూరులోని యలహంక ప్యాలెస్. అవును.. ఆయన ఆ ప్యాలెస్ దాటి రావడం లేదు.. ఎవ్వరిని కలవడం లేదు. ఏపీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు జగన్ చెప్పిన మాటలు ఇవి. 2019 ఎన్నికల్లో గెలిచినట్టు 151 సీట్లతో మనం సర్దుకుపోవద్దు. ఈసారి.. అంటే మొన్న జరిగిన ఎన్నికల్లో 175 సీట్లు సాధించాల్సిందే. దీని కోసం ఆయన అనేక మార్పులు చేర్పులు చేశారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలను మార్చేశారు. కొత్త వారిని చేర్చారు. పాతవారిని మార్చేశారు. మరి ఇంతా చేస్తే ఏం జరిగింది. ప్రజలు జగన్‌నే మార్చేశారు. 175 దేవుడెరుగు.. ఏకంగా 11కు పడిపోయింది సీట్ల సంఖ్య. జగన్ ఏం మాట్లాడారో ప్రజలు మర్చిపోయినా.. ఆయనకైతే గుర్తుండి ఉండే ఉంటుంది కదా. నేను ఊహించింది ఏంటి? జరిగింది ఏంటి? అనే డైలమాలో ఉండిపోయారు జగన్. తాడేపల్లి నుంచి మకాం ఫస్ట్ పులివెందులకు షిఫ్ట్ అయ్యింది. ఆ తర్వాత అటు నుంచి అటే బెంగళూరుకు వెళ్లిపోయారు. నిజానికి మొదట అందరూ అనుకున్నది ఏంటంటే.. జగన్‌పై ఇక్కడైతే నిఘా ఉంటుంది. అదే బెంగళూరులో అయితే అలాంటి ఇబ్బందులు ఉండవు. అక్కడే జగన్ కీలక నేతలతో కలిసి వ్యూహాలు రచిస్తారని అంతా ఊహించారు. కానీ.. అక్కడ ఇది కూడా జరగడం లేదు. జగన్‌తో నేతలు కూడా భేటీ అవ్వడం లేదు. కాబట్టి వ్యూహా రచన ఏం జరగడం లేదు. మరి బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో జగన్ ఏం చేస్తున్నారు?జగన్ బెంగళూరుకు వెళ్లడానికి రెండు కారణాలు ఉండి ఉండాలి. ఒకటి.. ఓటమి తర్వాత ఎవ్వరికి ముఖం చూపించుకునే పరిస్థితి లేకపోవడం. రెండవది.. ఐదేళ్ల పాటు సీఎంగా తెగ కష్టపడ్డాను కాబట్టి.. మనసుకు, శరీరానికి కాస్త రెస్ట్ కావాలని కోరుకోవడం. ఈ రెండు కారణాలలో ఏదో ఒక కారణంతోనే ఆయన బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి ఉండాలి. కానీ రెస్ట్ కోసమే ఆయన బెంగళూరుకు వెళ్లే చాన్స్ అయితే లేదు. ఎందుకంటే ఎన్నికలు ముగియనగానే ఆయన లండన్ వెళ్లారు. కుటుంబంతో సహా కొన్ని రోజుల పాటు ఆయన వివిధ దేశాలను చుట్టి వచ్చారు. చాలా రిలాక్సేషన్ తర్వాతే ఆయన తిరిగి ఇండియాకు వచ్చారు. ఆయన మళ్లీ రెస్ట్ కోసమే బెంగళూరుకు వెళ్లే పరిస్థితి అయితే లేదు. అయితే జగన్ ఓటమిని తట్టుకోలేకే బెంగళూరుకు తన కేరాఫ్ అడ్రస్‌ను మార్చేశారని తెలుస్తుంది.

జగన్‌కు తాడేపల్లిలో ఓ ఇల్లు ఉంది. ఆ తర్వాత సొంత గడ్డ పులివెందులలో మరో ఇల్లు ఉంది. కానీ ఈ రెండింటిలో దేనిని చూస్ చేసుకోలేకపోయారు. తాడేపల్లి అనేది అమరావతిలో ఉన్న ప్రాంతం. అక్కడ జగన్ అంటే నచ్చేవారు, మెచ్చేవారు ఎవరూ లేరు. అధికారంలో ఉన్నప్పుడు తన ఇంటి పరిసరాలవైపు ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అక్కడికి ఎవ్వరూ వచ్చినా.. ఏ నేతతో మాట్లాడినా.. వారి మొఖాల్లో 11 నెంబర్ కనిపిస్తుంది.అంతేకాదు.. ఎప్పుడు ఏ వైపు నుంచి నిరసన వ్యక్తమవుతుందో తెలియని పరిస్థితి. అందుకే పులివెందులలో పర్యటన పెట్టుకున్నారు. అక్కడ కూడా అదే పరిస్థితి.వైసీపీకి మంచి పట్టున్న ప్రాంతం రాయలసీమ అనే ముద్ర ఉండేది. ఈ ఎన్నికల దెబ్బకు ఆ ముద్ర కూడా చెరిగిపోయింది. పులివెందులలో తనను కలిసే నేతలు, అనుచరులను చూస్తుంటే ఆయనకు ఓటమి బాధ మరింత ఎక్కువవుతున్నట్టు తెలుస్తుంది. అందుకే ఒంటరిగా ఉండేందుకే ఆయన యలహంక ప్యాలెస్‌కు వెళ్లారని తెలుస్తుంది. అక్కడైతేనే తన మనసుకు కాస్త ప్రశాంతత దొరుకుతుంది. అక్కడైతేనే ఎవ్వరూ రారు.. ప్రభుత్వ నిఘా ఉండదు. నిరసనల బాధ లేదు.. పరామర్శల గోల లేదు. మొత్తానికి తన దారుణ ఓటమిని మర్చిపోయేందుకు టైమ్ దొరుకుతుంది. అసలు ఈ ఎన్నికలే జరగలేదు.. ఆ ఎన్నికల్లో నేను పోటీ చేయలేదు. 11 సీట్లు రాలేదు.. అనే ఫీలింగ్ కోసమే జగన్ యలహంక ప్యాలెస్‌కు చేరినట్టు అర్థమవుతుంది.

## రీవెంజ్ రాజకీయాలేనా....

విశాఖపట్టణం, జూన్ 29 (ప్రజాస్వరం) :

ఏపీలో రివేంజ్ రాజకీయాలు ఉండవని చంద్రబాబు ప్రకటించారు. కానీ వస్తూ వస్తూ మంగళగిరిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం కూల్చివేతతో పాలన ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యాలయాలకు నోటీసులు ఇచ్చారు. ఎందుకు కూల్చకూడదో సమాధానం ఇవ్వాలని వాటిలో పొందుపరిచారు. ఏపీలో ప్రతీకార రాజకీయాలు ఉండవని ఒకవైపు ప్రకటిస్తూనే.. తెర వెనుక సామ, దాన దండోపాయాలను ప్రయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా విధ్వంసకర పాలన అంటూ ప్రజల్లోకి వెళ్లిన వారే.. అధికారంలోకి వచ్చాక అదే తరహా పాలన ప్రారంభించడంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదర్శం మాటల వరకే పరిమితం అయిందని.. చేతలు చెయ్యి దాటి పోతున్నాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొద్ది రోజులపాటు పాలనపై దృష్టి సారిస్తే గత ప్రభుత్వ వైఫల్యాలు వాటంతట అవే బయటపడతాయని.. కానీ టిడిపి కూటమి దూకుడు మున్ముందు ఇబ్బందికర పరిస్థితులు తెచ్చిపెడతాయని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై కేసులు, చార్జ్ షీట్లు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వంలో నిర్ణయాలపై క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లు బయటకు తీయాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు వైసీపీలో కీలక నేతలుగా ఉన్న వారిపై రాజకీయంగా టార్గెట్ చేసుకున్నారు. మద్యం, ఇసుక కుంభకోణాలు అంటూ దర్యాప్తులు ప్రారంభించారు. ఏపీ బేవరేజెస్ చైర్మన్ వాసుదేవరెడ్డి ఇంట్లో కీలక తనిఖీలు చేశారు.మరోవైపు అధికారులను పెద్ద ఎత్తున బదిలీ చేశారు. 19 మంది ఐఎఎస్ అధికారులపై ఒకేసారి బదిలీ వేటు వేశారు. నలుగురు కీలక అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా మొండి చేయి చూపారు. మాజీ సీఎం జగన్ తో పాటు ఆయనకు అత్యంత సన్నిహితులైన సజ్జల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. ఇలా మొత్తం జగన్ అస్మదీయుల చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. ఏ చిన్న అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు.గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, కొన్ని కీలక ప్రాజెక్టులలో వీరి పాత్ర ఏంటి అన్నది పూర్తి ఆరా తీస్తున్నారు.ప్రధానంగా గత ఐదేళ్లుగాప్రభుత్వం మద్యం విధానంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.ప్రభుత్వంలో ఆ నలుగురు పెద్దల పాత్ర ఇందులో ఉందని అనుమానిస్తున్నారు. పక్కా ఆధారాలను సేకరిస్తున్నారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలని.. ఆ కుటుంబాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని గట్టి వ్యూహం పన్నుతున్నారు. అసలు పుంగనూరులో పెద్దిరెడ్డి అడుగుపెట్టకుండా చేయాలని భావిస్తున్నారు. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లను టిడిపి వైపు వచ్చేలా అన్ని రకాల ఒత్తిడిలు చేశారు. ఒత్తిళ్లకు తలొగ్గి వారు టిడిపి వైపు వచ్చేందుకు కూడా సిద్ధపడ్డారు. వైసీపీ నేతలు నోరు తెరవకుండా కేసుల పేరుతో వారిని భయపెడుతున్నారు. బహిరంగంగా మాట్లాడేందుకు కూడా వారు భయపడుతున్నారు.వైసీపీలో ఫైర్ బ్రాండ్లు గా ఉన్నవారు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయేలా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.గత ఐదు సంవత్సరాల విధ్వంసకర పాలన అంటూ విపక్షాలు చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మారు. వైసీపీని అధికారానికి దూరం చేశారు. అధికార పీఠంపై కూటమిని నిలబెట్టారు. కానీ అదే పందాను కూటమి ప్రభుత్వం సైతం అనుసరిస్తుండడాన్ని మాత్రం ప్రజలు గమనిస్తున్నారు. మున్ముందు ఇదే దూకుడుతో ముందుకు సాగితే.. కూటమి ప్రభుత్వం సైతం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకోవడం ఖాయం. అది ఎంతో దూరంలో లేదు. ఆలోచించుకోవాల్సింది చంద్రబాబుతో పాటు పవనే. పగ ప్రతీకార రాజకీయాలకు దూరంగా ఉండి సజావుగా పాలన సాగిస్తే ప్రజల మన్ననలు అందుకుంటారు. లేకుంటే మూల్యం తప్పదని విశ్లేషకులు సైతం హెచ్చరిస్తున్నారు.

## ఘాట్ రోడ్డులో ఏనుగుల హల్ చల్

తిరుమల, జూన్ 29 (ప్రజాస్వరం) :

తిరుమల మొదటి ఘాట్ లో ఏడో మైలు వద్ద ఏనుగులు హల్చల్ చేసాయి. ఏనుగుల గుంపు ఘాట్ రోడ్ దాటాయి. ఏనుగులను చూసిని వాహనదారులు భయాందోళనకు గురైయారు. రంగంలోకి దిగిన న వాహనదారులు. టిటిడి పెట్రోలింగ్ సెక్యూరిటీ సిబ్బంది పెద్ద పెద్ద శబ్దాలు చేసి ఏనుగులను అడవిలోకి తరిమివేసారు. ఘాట్ రోడ్లో దాదాపు గంట సేపు ట్రాఫిక్ స్తంభించింది.

## ఏడాది ముందే... రెడ్ సిగ్నల్

### లైట్ తీసుకున్న జగన్

తిరుపతి, జూన్ 29 (ప్రజాస్వరం) :

2024 శాసనసభ ఎన్నికల్లో తాము ఎలా తీర్పు చెప్పబోతున్నామో జనం ఒక ఏడాది ముందే చెప్పారు. కానీ వైసీపీ అధినేత జగన్ కు మాత్రం అర్థం కాలేదు. అర్థం అయినా పట్టించుకోలేదనుకోవాలి. జనం స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. మేం ఇచ్చే తీర్పు ఇదే అని కుండబద్దలు కొట్టారు. అయినా అలివిమాలిన మొండితనం అహం దానిని జీర్ణం చేసుకోవడానికి జగన్ కు అడ్డం వచ్చినట్లుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నట్లు తీరా శాసనసభ ఎన్నికలు అయిపోయిన తర్వాత బాధపడి ఏం లాభం? మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు వచ్చినప్పుడే జగన్ మేలుకుని ఉంటే ఇంత దారుణమైన ఓటమిని మాత్రం ఖచ్చితంగా జగన్ చవి చూసేవారు కాదు. పట్టభద్రుల ఎన్నికల్లో మూడు చోట్ల ఓటమికి గల కారణాలను లోతుగా పరిశీలించి ఉంటే ఇంతటి పరిస్థితి పార్టీకి పట్టేది కాదు. అవును.. ఎవరు మర్చిపోయినా.. జగన్ గుర్తుకు తెచ్చుకోవాలి. శాసనసభ ఎన్నికలకు ఏడాదిన్నర ముందుగానే రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మూడు ప్రాంతాలు అంటే దాదాపు రాష్ట్రమంతటా ఆ ఎన్నికల ఫలితాలు ప్రజానాడిని ప్రతిబింబిస్తాయి. ఒకరకంగా జగన్ కు ఆ ఎన్నిక మంచి చేయాల్సి ఉంది. ఎందుకంటే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ అధికార వైసీపీ ఓటమి పాలయింది. అప్పటి వరకూ ఓటమి అన్న మాట ఎరుగని జగన్ అండ్ కో దానిని తేలిగ్గా తీసిపారేశారు. పేరుకు పట్టభద్రుల స్థానాలయినప్పటికీ దాదాపు వందకు పైగా శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే ఎన్నికలవి. ఉత్తరాంధ్ర, పశ్చిమ రాయలసీమ, తూర్పు రాయలసీమ ప్రాంతాల్లో ఎన్నికలు జరిగాయి. అప్పుడు జనసేనతో పొత్తు లేదు. బీజేపీతో టీడీపీకి సఖ్యత లేదు. అయినా జనం టీడీపీ అభ్యర్థులకే పట్టం కట్టారు. ఇది బలమైన సంకేతం కాదా? ఇక్కడ ఓటమి ఎందుకొచ్చిందని ఒక్క రోజు దానిపై కేటాయించి పోస్టుమార్టం చేస్తే ఇంతటి దుర్గతి పట్టి ఉండేది కాదు గదా,అప్పటి వరకూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీదే వన్ సైడ్ విక్టరీ. అన్ని కార్పొరేషన్లు కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో తాడిపత్రి మినహాయించి ఫ్యాన్ పార్టీ అన్నింటినీ తన ఖాతాలో వేసుకుంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రజలు, ప్రభుత్వోద్యోగుల నాడి తెలుస్తుంది. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందో సానుకూలత ఉందో తెలుసుకునే వీలుంది. పశ్చిమ రాయలసీమ పరిధిలోని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ తరుపున భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పోటీ చేసి గెలిచారు. తూర్పు రాయలసీమకు సంబంధించి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జరుగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వేపాడ చిరంజీవిరావు విజయం సాధించారు. అయితే అప్పుడు వైసీపీ నేతలు ఈ ఎన్నికలు తమకు కొత్త అని, ఎలక్షనీరింగ్ ను తమ నేతలు చేయలేకపోయారని కుంటిసాకులు చెప్పి జగన్ ను తప్పుదోవపట్టించారు. అది నమ్మితాడేపల్లిలో కూర్చున్న జగన్ ఆ ఫలితాలను తేలిగ్గా తీసుకున్నారు.ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓమిని చూసైనా అక్కడ రాజధాని కంటే జనం మరొకటి ఆలోచిస్తున్నారని భావించి ఉంటే ఇంత భారీ డ్యామేజీ జరిగి ఉండేది కాదు. కానీ ఆ పనిచేయలేదు. రాయలసీమలో పట్టున్న వైసీపీకి చిత్తూరు, నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటమిని చవిచూసినప్పుడయినా ఎక్కడో తేడా కొడుతుందన్న సందేహం వచ్చి ఉండాలి. కానీ సీమ తనను మోసం చేయదనుకున్నారు. నెల్లూరు, ప్రకాశంలో తనకు తిరుగులేదనుకున్నారు. అతి విశ్వాసంతో ఆ ఓటమిని అస్సలు పట్టించుకోలేదు. ఆ ఓటమిపై కనీసం విశ్లేషణ చేసేంత తీరిక కూడా జగన్ కు లేదు. పోనీ ఏమైనా పర్యటనలతో బిజీగా ఉన్నారా? అంటే అదీ లేదు. మూడు ప్రాంతాల నేతలను పిలిచి ఒక్కసారి మాట్లాడి వారితో గ్రౌండ్ రియాలిటీ తెలుసుకుని ఉంటే నాడే తన పరిస్థితి తనకు తెలిసి వచ్చేది. కానీ జగన్ ను అలాంటి పోస్టుమార్టం చేయకుండా కొందరు కోటరీ నేతలు అడ్డుపడటంతో శాసనసభ ఎన్నికలకు వచ్చే సరికి అసలుకే ఎసరు వచ్చింది. ప్రభుత్వంపై యువతలో వ్యతిరేకత ఎక్కువగా ఉందని నాడే ఆ ఎన్నికల్లో వ్యక్తమయింది. నిరుద్యోగ సమస్య పెరిగి పోవడం, పరిశ్రమలు రాకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గడం వంటి కారణాలతో గ్రాడ్యుయేట్లు తమకు అండగా నిలుస్తారని భావించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. పథకాల ప్రయోజనం పొందుతున్న కుటుంబాలకు చెందిన వారు కూడా పెద్ద సంఖ్యలో ఈ ఓటర్ల జాబితాలో ఉన్నారు ప్రభుత్వ ఉద్యోగులు కూడా అడ్డంతిరిగి వైసీపీకి వ్యతిరేకంగా పనిచేశారు. అప్పుడు ఆఎన్నికలు బ్యాలట్ పేపర్లపైనే జరిగాయి. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నది జగన్. ఆయనకు అనుకూలమైన పోలీసులు, అధికారులున్నారు. కానీ సొంత జిల్లా కడప ప్రాంతంలోనూ టీడీపీ నాడు గెలిచిందంటే నాడే టీడీపీ విజయం ఖాయమయిందని జగన్ గుర్తించాల్సి ఉంది. ఒకరకంగా చెప్పాలంటే ఆరోజే టీడీపీ విజయం ఖాయమయింది. జగన్ ఆ ఓటమిని ఈజీగా తీసుకున్నారు. అదే అసలు ఎన్నికలకు వచ్చేసరికి మరింత ఎక్కువయింది. ఆరోజు ఏమాత్రం మేలుకుని కొంతలో కొంతయినా మారి ఉన్నా, నిర్ణయాలను లోతుగా విశ్లేషించుకున్నట్లయితే నేడు ఇంతటి ఘోరమైన ఓటమి మాత్రం వచ్చేది కాదు. అభ్యర్థులను మారిస్తే చాలని జగన్ అనుకున్నారు కానీ అసలు కారణం తానేనని మాత్రం గుర్తించలేకపోవడమే అనర్థానికి కారణం.

## నేతలపై కేసులు తిరగదోడుతున్నారు...

విజయవాడ, జూన్ 29 (ప్రజాస్వరం) :


వైసిపి ముఖ్య నేతలపై రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ చేసిందా? గత ఐదేళ్లలో వైసిపి నేతలపై నమోదైన కేసుల స్టేటస్ రిపోర్టు కోరిందా? ముఖ్య కేసులను రీఓపెన్ చేస్తోందా? అదే జరిగితే వైసిపి ముఖ్య నేతల చుట్టూ ఉచ్చు బిగియనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ పాత కేసుల్లో సజ్జలతో సహా వైసిపి కీలక నేతలు ఉన్నారు. దీంతో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జగన్ సర్కార్ హయాంలో రాజకీయంగా అనేక కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల వివరాలు పైన కొత్త ప్రభుత్వం ఆరా తీస్తోంది.ఉండవల్లి లోని చంద్రబాబు ఇంటిపై మాజీ మంత్రి జోగి రమేష్ దండయాత్ర చేసిన సంగతి తెలిసిందే. అప్పటి సీఎం జగన్ పై చంద్రబాబు కామెంట్స్ చేశారని ఆరోపిస్తూ భారీ వాహన శ్రేణితో ఉండవల్లి లోని చంద్రబాబు నివాసం పై జోగి రమేష్ దండయాత్ర చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో టిడిపి నేతలు ప్రతిఘటించారు కూడా. అయితే అప్పట్లో చిన్నపాటి కేసు మాత్రమే నమోదయింది. ఇప్పుడు అదే కేసులో జోగి రమేష్ తో పాటుగా వైసిపి ముఖ్య నేతలపై విచారణ జరిగే అవకాశం ఉంది.టిడిపి కేంద్ర కార్యాలయం పై వైసీపీ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పార్టీ కార్యాలయంలో అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం అయింది. అప్పట్లో సంచలనంగా మారింది. దేవినేని అవినాష్, అప్పి రెడ్డి కను సన్నల్లో ఈ దాడి జరిగినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. ఆ సమయంలోనే సీఎంగా ఉన్న జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు బీపీ వస్తే ఇలాంటి ఘటనలే జరుగుతాయని తేలిగ్గా మాట్లాడారు. డిజిపి సైతం చిన్నపాటి ఘటనగా చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ కేసు విషయంలో సైతం పోలీసులు పట్టు బిగించే అవకాశం ఉంది. దేవినేని అవినాష్ తో పాటు అప్పిరెడ్డి పై ఉక్కు పాదం మోపే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు విజయవాడలో టిడిపి నేత పట్టాభి ఇంటిపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసు సైతం మళ్లీ తెరపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత ఐదు సంవత్సరాలుగా జరిగిన ప్రతి పరిణామాన్ని కూటమి ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. తనను చంపమని ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి ప్రోత్సహించారంటూ ఉద్యోగ సంఘ నేత సూర్యనారాయణ చేసిన ఆరోపణల పై సైతం పోలీసులు విచారణ చేపట్టే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా కేంద్రంగా చోటు చేసుకున్న రాజకీయ దాడులపై విచారణ ప్రారంభం కానుంది. కరోనా సమయంలో వివాదాస్పదంగా మారిన డాక్టర్ సుధాకర్ మరణం, అధికారులపై దాడులు వంటి వాటిపై పోలీస్ విచారణ ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా పరిణామాలతో వైసీపీలో ఒక రకమైన ఆందోళన వ్యక్తమవుతోంది.

## తక్కువ ధరలో మంచి కార్ల కోసం చూస్తున్నారా.?



తక్కువ ధరలో అందుబాటులో ఉన్న బెస్ట్ కార్లలో హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ఒకటి. ఈ కారు ప్రారంభ వేరియంట్ ధర రూ. 5.84 లక్షల ఎక్స్ షోరూమ్ ప్రైజ్‌గా ఉంది. ఇందులో ఆరు ఎయిర్ బ్యాగ్స్ అందించారు. ఇక ఈ కారులో 1.2 లీటర్ నేచురల్లీ యాస్పిరేటెడ్ ఇంజిన్‌ను ఇచ్చార. సీఎన్‌జీ ఆప్షన్ కూడా అందుబాటులో ఉంది. టాటా పంచ్ కూడా తక్కువ బడ్జెట్‌లో అందుబాటులో ఉంది. ఈ కారు ప్రారంభ వేరియంట్ ఎక్స్ షోరూమ్ వేరియంట్ ధర రూ. 5.99 లక్షలుగా ఉంది. ఇక ఈ కారులో 1.2 లీటర్ నేచురల్లీ యాస్పిరేటెడ్ ఇంజిన్ అందించారు. 5 స్పీడ్ మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో తీసుకొచ్చారు సీఎన్‌జీ ఆప్షన్ కూడా అందించారు. కాస్త ధర ఎక్కువే అయినా మినీ ఎస్‌యూవీని తలపించే హ్యుందాయ్ ఎక్స్‌టర్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఈ కారు ఎక్స్ షోరూం ప్రైజ్ రూ. 6.12 లక్షల నుంచి మొదలవుతుంది. ఈ కారు 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఆటోమేటిక్ మోడల్స్‌లో అందుబాటులో ఉంది. సీఎన్‌జీ ఆప్షన్‌లో కూడా అందుబాటులో ఉంది. భద్రతతో పాటు మంచి ఫీచర్లతో కూడిన మరో కారు టాటా టియాగో. ఇందులో 1.2 లీటర్ నేచురల్లీ యాస్పిరేటెడ్ ఇంజిన్‌ను అందించారు. 5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ వేరియంట్లలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కారు ప్రారంభవేరియంట్ ధర రూ. 5.59 లక్షలుగా నిర్ణయించారు.

## ఈ రైల్వే స్టాక్ హాట్ కేక్..



ప్రస్తుతం మార్కెట్లో అత్యధిక రాబడినిచ్చే మార్గాలు ఏమైనా ఉన్నాయంటే అది షేర్, స్టాక్ మార్కెట్లని కచ్చితంగా చెప్పొచ్చు. అయితే వాటిల్లో ఎంత రాబడి ఉంటుందో.. అంతే స్థాయిలో రిస్క్ కూడా ఉంటుంది. పరిస్థితులు వేగంగా మారిపోతుంటాయి. మార్కెట్ ఎప్పుడు ఎలా స్పందిస్తుందో అంచనా వేయడం, అర్థం చేసుకోవడం అంత సులభమైంది ఏమి కాదు. అయితే దానిపైనే ఉండే కొంతమంది నిపుణులు మాత్రం ఏ స్టాక్ పుంజుకుంటుంది? ఏ స్టాక్ లో పెట్టుబడులు పెడితే దీర్ఘకాలంలో మంచి లాభాలు వస్తాయన్న అంశాలను లెక్కించి సూచనలు చేస్తుంటారు. అలాగే ప్రస్తుతం భారతీయ రైల్వేకు ఫైనాన్సింగ్ చేసే ఓ కంపెనీకి ఓ మల్టీ బ్యాగర్ స్టాక్ గురించి అంతా చర్చించుకుంటున్నారు. ఇది దీర్ఘకాలం సస్టైన్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ స్టాక్ ఏంటి? దాని పరిస్థితి ఏంటి? తెలుసుకుందాం రండి.. రైల్వే పీఎస్‌యూ స్టాక్ ఐఆర్ఎఫ్‌సీని దీర్ఘకాలానికి కొనుగోలు చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. రైల్వేల నుంచి కంపెనీలకు భారీగా ఆర్డర్లు వస్తున్నాయని.. రైల్వే కంపెనీల నిధుల అవసరాలను ఈ ఐఆర్ఎఫ్సీ తీరుస్తుందని వివరిస్తున్నారు. ఇది చాల పెద్ద సంస్థని, దేశ వ్యాప్తంగా చేపట్టే రైల్వే ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ చేయడంలో ఈ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెబుతున్నారు..ఈ కంపెనీ ఎన్‌సీఏ పూర్తిగా శూన్యం. ఇటీవల ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో ఎంఓయూ కుదుర్చుకుంది. ఇది కూడా పెద్ద సానుకూలాంశం. కంపెనీకి బలమైన ఫండమెంటల్స్ ఉన్నాయి. కంపెనీ భవిష్యత్తులో వృద్ధికి మంచి అవకాశం ఉంది.

## ఈవీలకు ప్రత్యామ్నాయంగా సీఎన్‌జీ కార్లు..





భారతదేశంలో ఇటీవల కాలంలో కార్ల కొనుగోలు తారాస్థాయికు చేరింది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు సొంతకారు కొనుగోలు చేయాలనే కలను నిజం చేసుకోవడానికి వాహన రుణాల సౌకర్యంతో సొంత కార్లను కొనుగోలు చేస్తున్నారు. అయితే కారు కొనుగోలు చేసినా దాని నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో అందుబాటులోకి వచ్చిన ఈవీ కార్లు పెద్దగా మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకోవడం లేదు. కాబట్టి ఇటీవల కాలంలో సీఎన్‌జీ కార్ల కొనుగోళ్లకు అంతా ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న కార్లను కూడా సీఎన్‌జీగా అప్‌గ్రేడ్ చేసుకునే సౌకర్యం ఉండడంతో చాలా మంది ఈ పని చేస్తున్నారు. అయితే ఈ కార్లు అధిక మైలేజ్‌ను ఇవ్వడంతో సీఎన్‌జీ సౌకర్యం ఉన్న కార్ల కొనుగోలుకు చాలా మంది ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులోకి రానున్న సీఎన్‌జీ కార్ల గురించి తెలుసుకుందాం. మారుతి స్విఫ్ట్ సీఎన్‌జీ మేక్‌కర్వ్‌తో వస్తుంది. కొత్త స్విఫ్ట్, 3-సిలిండర్ జెడ్ 12ఈ ఇంజన్‌తో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ సీఎన్‌జీ పర్యావరణ అనుకూలమైన, బడ్జెట్ ధరలకు డిమాండ్ ఉన భారతీయ మార్కెట్లో లాంచ్ కానుంది. అయితే ఈ సీఎన్‌జీ కారు అధికారిక విడుదల తేదీనీ మారుతీ ధ్రువీకరించలేదు.

# డాక్టర్ రెడ్డీస్ నుంచి పెర్టుజుమ్యాబ్ బయోసిమిలర్ ఔషధం




రొమ్ము క్యాన్సర్ చికిత్సలో వినియోగించే పెర్టుజుమ్యాబ్ బయోసిమిలర్ ఔషధాన్ని మనదేశంలో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, జైడస్ లైఫ్‌సైన్సెస్ ఉమ్మడిగా విక్రయించనున్నాయి.దీనిపై రెండు కంపెనీల మధ్య లైసెన్సింగ్ ఒప్పందం కుదిరింది. ఈ బయోసిమిలర్ ఔషధాన్ని జైడస్ రీసెర్చ్ సెంటర్ (జడ్ఆర్‌సీ)లోని శాస్త్రవేత్తల బృందం సొంతంగా అభివృద్ధి చేసింది. రెండు కంపెనీల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం డాక్టర్ రెడ్డీస్‌కు ఈ మందుపై జైడస్ నుంచి 'సెమీ-ఎక్స్‌క్లూజివ్' హక్కులు లభిస్తాయి. దీని కోసం జైడస్‌కు లైసెన్సింగ్ ఫీజును డాక్టర్ రెడ్డీస్ చెల్లిస్తుంది. పెర్టుజుమ్యాబ్ బయోసిమిలర్ ఔషధాన్ని డాక్టర్ రెడ్డీస్ 'వుమ్యాబ్' అనే బ్రాండుతో విక్రయిస్తుంది. అదే సమయంలో జైడస్ దీన్ని 'సిగ్రిమా' అనే పేరుతో విడుదల చేస్తుంది. రొమ్ము క్యాన్సర్ (హెర్2 పాజిటివ్) వచ్చిన వారికి కీమోథెరపీ, ట్రస్టుజుమ్యాబ్, పెర్టుజుమ్యాబ్ మందులు వినియోగిస్తారు. డాక్టర్ రెడ్డీస్ ఇప్పటికే హెర్విక్టా అనే బ్రాండు పేరుతో ట్రస్టుజుమ్యాబ్ బయోసిమిలర్ ఔషధాన్ని విక్రయిస్తోంది. పెర్టుజుమ్యాబ్ మందును కూడా ఇప్పుడు అందుబాటులోకి తీసుకువస్తున్నందున రొమ్ము క్యాన్సర్ బాధితులకు పూర్తి చికిత్సను తాము అందించినట్లు అవుతుందని డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. సరైన చికిత్స తీసుకోని పక్షంలో హెర్2 పాజిటివ్ రొమ్ము క్యాన్సర్ వేగంగా విస్తరిస్తుంది. ఏటా 2 లక్షలకు పైగా రొమ్ము క్యాన్సర్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇందులో 25 శాతం కేసులు హెర్2 పాజిటివ్ కేసులు ఉంటున్నాయి. జైడస్‌తో ఒప్పందం వల్ల మనదేశంలో ఎక్కువ మందికి పెర్టుజుమ్యాబ్ మందును అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఏర్పడినట్లు డాక్టర్ రెడ్డీస్ వివరించింది.

# ఏటీఎమ్ కార్డు ఉందా.?




ప్రస్తుతం బ్యాంక్ ఖాతా లేని వారు లేరని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వ పథకాలు మొదలు అన్నింటికీ బ్యాంకు ఖాతా అనివార్యంగా మారింది. దీంతో సహజంగానే ఏటీఎమ్‌ల వినియోగం కూడా పెరిగింది. వీటిలో డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు ఉంటాయని తెలిసిందే. అయితే మనం ఉపయోగించే ఏటీఎమ్ కార్డులపై బీమా ఉంటుందని మీలో ఎంత మందికి తెలుసు. అవును కార్డుల ఆధారంగా ఏకంగా రూ. 10 లక్షల వరకు కూడా బీమా అందిస్తారు. ఇంతకీ ఏ కార్డులపై ఎంత బీమా వర్తిస్తుంది.? వీటిని ఎలా క్లెమ్ చేసుకుంటారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఎస్‌బీఐ గోల్డ్ మాస్టర్ కార్డ్ లేదా వీసా కార్డ్ కలిగి ఉన్న వారికి రూ. 4 లక్షల ఎయిర్ డెత్ (విమాన ప్రమాదాల్లో మరణిస్తే), రూ. 2 లక్షల నాన్ ఎయిర్ ఇన్సూరెన్స్ కవర్ అవుతుంది. ఇక ప్రీమియం కార్డ్ హోల్డర్స్‌కు రూ. 10 లక్షల ఎయిర్ డెత్, రూ. 5 లక్షల నాన్ ఎయిర్ కవర్ లభిస్తుంది. కాగా సాధారణ మాస్టర్‌కార్డ్‌పై రూ. 50 వేలు, ప్లాటినం మాస్టర్‌కార్డ్‌పై రూ. 5 లక్షల రూపాయలు, వీసా కార్డుపై రూ. 2 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తారు. అలాగే ప్రధాన మంత్రి జనధన్ యోజన కింద ఓపెన్ చేసిన వారికి రూ. 1 నుంచి రూ. 2 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుంది.

## ఈ ఏడాది పూర్తి బడ్జెట్ ఫిబ్రవరిలో కాకుండా జూలైలో ఎందుకు సమర్పిస్తున్నారు?



జూలై మూడో వారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది పూర్తి బడ్జెట్. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి సీతారామన్. 7 బడ్జెట్‌లు సమర్పించిన రికార్డును ఆమె సొంతం చేసుకున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1, 2024న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను జూలైలో ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు జూలై నెలనే ఎందుకు ఎంచుకున్నారో తెలుసుకుందాం. లోక్‌సభ ఎన్నికలు లేని సంవత్సరంలో సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అంటే, కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తారు. ఎన్నికలు జరిగిన ఏడాదిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అందులో పరిపాలనా, ఆర్థిక వ్యయాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుంది. ఇది పరిపాలనా ఖర్చులు, ఉద్యోగుల జీతం, ఇతర ఖర్చులను అందిస్తుంది. ఎన్నికల ఫలితాల తర్వాత సాధారణ బడ్జెట్‌లో అనేక కొత్త పథకాలు, పాత పథకాలు, రాయితీలు, పన్నుల నిర్మాణాలు చేపట్టారు. ఈ ఏడాదిలో ఎన్నికలు జరిగాయి కాబట్టి ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి పూర్తి స్థాయి బడ్జెట్ జూలై నెలలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యంతర బడ్జెట్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.

## ప్రాథమిక డీమ్యాట్ ఖాతా పరిమితి రూ.10 లక్షలకు పెంపు




సెక్యూరిటీల మార్కెట్‌లో చిన్న మదుపర్ల ప్రాతినిధ్యం పెంచేందుకు, ప్రాథమిక సేవల డీమ్యాట్ ఖాతా (బీఎస్‌డీఏ) పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సెబీ తెలిపింది.కొత్త మార్గదర్శకాలు సెప్టెంబరు 1 నుంచి అమల్లోకి వస్తాయని సర్క్యులర్‌లో పేర్కొంది. సాధారణ డీమ్యాట్ ఖాతాతో పోలిస్తే బీఎస్‌డీఏ పరిమాణం తక్కువగా ఉంటుంది. చిన్న పోర్ట్‌ఫోలియోలు కలిగిన మదుపర్లపై డీమ్యాట్ ఛార్జీల భారం తగ్గించేందుకు 2021లో సెబీ ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది. అన్ని డిపాజిటరీల్లో ఒక పేరు మీద ఒకటే బీఎస్‌డీఏను అనుమతిస్తారు. ఇందులో డెట్, నాన్ డెట్ సెక్యూరిటీల విలువ రూ.10 లక్షలను మించకూడదు. ఇంతకు ముందు రూ.2 లక్షల వరకు డెట్ సెక్యూరిటీలకు అనుమతించేవారు. రూ.4 లక్షల వరకు పోర్ట్‌ఫోలియో విలువ ఉంటే ఎటువంటి వార్షిక నిర్వహణ ఛార్జీలు ఉండవు. రూ.4-10 లక్షల పోర్ట్‌ఫోలియో విలువపై రూ.100 ఛార్జీ వసూలు చేస్తారు. రూ.10 లక్షల విలువ దాటితే బీఎస్‌డీఏ ఖాతా ఆటోమేటిక్‌గా సాధారణ డీమ్యాట్ ఖాతాగా మారిపోతుంది.

# మార్క్ రమ్ ట్రాక్ రికార్డ్?

ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు అందరూ కూడా గత కొన్ని రోజుల నుంచి ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఎన్నో రోజులుగా ప్రేక్షకులందరికీ అలరిస్తూ వస్తున్న టి20 వరల్డ్ కప్ 2024 ఎడిషన్ ప్రస్తుతం తుది అంకానికి చేరుకుంది.ఎన్నో రోజులుగా మ్యాచ్ లు ఉత్కంఠ భరితంగా సాగుతూ వస్తుండగా ఇక ఇప్పుడు.. నేడు ఫైనల్ మ్యాచ్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. ఆఫ్ఘనిస్థాన్ ను ఓడించి సౌత్ ఆఫ్రికా ఇంగ్లాండ్ ను ఓడించి ఫైనల్ లో అడుగుపెట్టాయి. ఈ క్రమంలోని వరల్డ్ కప్ టైటిల్ కోసం నేడు ఫైనల్ పోరులో తలపడేందుకు సిద్ధమవుతున్నాయి అని చెప్పాలి. అయితే 2023 వరల్డ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయిన భారత జట్టు 2024 టి20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడేందుకు సిద్ధమవుతుంది. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో కప్పు గెలవాలని పట్టుదలతో ఉంది. అయితే టీమిండియా ఇప్పటివరకు టి20 వరల్డ్ కప్ ఫైనల్ కు వచ్చి దాదాపు 10 ఏళ్లు పూర్తవుతుంది. 2014లో విరాట్ కోహ్లీ విరోచిత పోరాటంతో అప్పట్లో ఫైనల్ లోకి వచ్చింది. కానీ కప్పు మాత్రం గెలవలేకపోయింది. ఇంకోవైపు సౌత్ ఆఫ్రికా మొట్టమొదటిసారి ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్ కు వచ్చింది అని చెప్పాలి అయితే ఫైనల్ పోరుకి ముందు అటు సౌత్ ఆఫ్రికా కెప్టెన్ మార్క్ రమ్ ట్రాక్ రికార్డు భారత జట్టును భయపెడుతుంది. 2014లో



అండర్ 19 వరల్డ్ కప్ గెలిచి సౌత్ ఆఫ్రికా జట్టుకి మొదటి ఐసిసి ట్రోఫీ అందించాడు మార్కరమ్. ఆ టోర్నీలో ఆరు మ్యాచ్లకు గాను ఆరు మ్యాచ్ లలో గెలిచి దక్షిణాఫ్రికా రికార్డు సృష్టించింది.

## సౌత్ ఆఫ్రికాను ఓడించాలంటే..



ఎన్నో రోజులుగా ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా అలరిస్తూ వచ్చిన టీ20 వరల్డ్ 2024 ఎడిషన్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది అన్న విషయం తెలిసిందే. కాగా మొన్నటికి మొన్న సెమీఫైనల్ మ్యాచ్లు జరగ్గా నేడు ఫైనల్ పోరు జరగబోతుంది. ఆఫ్ఘనిస్తాన్ ను ఓడించి సౌత్ ఆఫ్రికా ఫైనల్లో అడుగుపెడితే.. ఇంగ్లాండ్ లాంటి పటిష్టమైన జట్టును ఓడించి టీమిండియం ఫైనల్ పోరుకు సిద్ధమైంది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ రెండు టీమ్స్ కూడా ఒక్క ఓటమి లేకుండా ఈ వరల్డ్ కప్ ఎడిషన్ లో ప్రస్థానాన్ని కొనసాగించి ఫైనల్ వరకు చేరుకున్నాయి. ఇక ఇప్పుడు ఫైనల్ లో ఈ రెండు టీమ్స్ మధ్య ఎలాంటి ఫైట్ జరగబోతుంది అనే విషయంపై అందరిలో ఉత్కంఠ నెలకొంది అని చెప్పాలి. అయితే ఎన్నో రోజుల నుంచి ఇలా ఫైనల్ వరకు చేరుకొని కప్పు మిస్ చేసుకుంటున్న టీమిండియా ఈసారి మాత్రం ఎలాంటి తప్పులు చేయకుండా వరల్డ్ కప్ టైటిల్ ఎగరేసుకుపోవాలని అనుకుంటుంది. ఇలాంటి సమయంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మకు కీలకమైన సలహా ఇచ్చాడు క్రికెట్ లెజెండ్ భారత మాజీ ఆటగాడు సౌరబ్ గంగూలీ. తుది పోరులో సఫారీలను చిత్తు చేయాలి అంటే దూకుడు మంత్రం పాటించాల్సిందే అంటూ చెప్పుకొచ్చాడు. సెమీఫైనల్ లో ఇంగ్లాండ్ పై భారత జట్టు అద్భుతంగా ఆడింది. కెప్టెన్ రోహిత్ శర్మ టీమ్ ఇండియాను ముందుకు నడిపించిన విధానం సూపర్. ఇక రోహిత్ శర్మ బ్యాటింగ్ అమోఘం. బ్రిలియంట్ ఇన్నింగ్స్ తో అలరించాడు.

## టీమిండియా షాకింగ్ డెసిషన్?



వరల్డ్ క్రికెట్లో అగ్రశ్రేణి టీమ్స్లలో ఒకటిగా కొనసాగుతున్న టీమ్ ఇండియా.. గత కొంతకాలం నుంచి మాత్రం వరల్డ్ కప్ టైటిల్ గెలవడంలో వెనకబడిపోయింది అని చెప్పాలి.అప్పుడెప్పుడో ధోని కెప్టెన్సీ లో గెలిచిన వరల్డ్ కప్ తప్ప ఇప్పటివరకు భారత జట్టు ఒక్క టైటిల్ కూడా గెలవలేకపోయింది కెప్టెన్లు మారిన కోచులు మారిన ఆ జట్టుకు వరల్డ్ కప్ గెలవాలి అనే కల మాత్రం నెరవేరడం లేదు. ఇక గత కొంతకాలం నుంచి టైటిల్ నెగ్గడానికి చేరువుగా వెళుతున్న టీమిండియా.. ఫైనల్ పోరులో ఓడిపోయి అటు అభిమానులు అందరిని కూడా ఎంతగానో నిరాశ పరుస్తుంది. ఇకపోతే 2024 టి20 వరల్డ్ కప్ టోర్నీ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. దీంతో నేడు సౌత్ ఆఫ్రికా ఫైనల్ మ్యాచ్ జరగబోతుంది అని చెప్పాలి. కాగా నేడు ఫైనల్ లో తలబడుతున్న రెండు జట్లు కూడా ఇప్పటివరకు ఈ వరల్డ్ కప్ లో ఒక్క ఓటమి లేకుండా ఫైనల్ పోరు వరకు దూసుకు వచ్చాయి. అయితే తొలిసారి ఫైనల్ లో అడుగుపెట్టిన సౌత్ ఆఫ్రికా ఐసీసీ ట్రోఫీ ఆకలిని తీర్చుకోవాలని చూస్తుంటే.. 2023 ట్రోఫీని అడుగు దూరంలో కోల్పోయిన టీమ్ ఇండియా మాత్రం ఈసారి ఎట్టి పరిస్థితుల్లో టైటిల్ ఎగరేసుకు పోవాలని అనుకుంటుంది. ఈ క్రమంలోనే ఫైనల్ లాంటి పెద్ద మ్యాచ్ కి ముందు.. ఏ జట్టు అయిన అటు ప్రాక్టీస్ లో మునిగి తేలుతూ ఉంటుంది. కానీ టీమ్ ఇండియా మాత్రం తుది పోరుకు ముందు షాకింగ్ డెసిషన్ తీసుకుంది. ఇటీవలే ఫైనల్ కి ముందు టీమిండియా కు సంబంధించి ఐసీసీ అధికారికంగా కొన్ని ప్రకటనలు విడుదల చేసింది. ఫైనల్ మ్యాచ్ కి ముందు భారత జట్టు విలేకరుల సమావేశం ఉండదని అందులో పేర్కొంది. దీంతో భారత జట్టు తన ప్రాక్టీస్ సెషన్ కూడా రద్దు చేసుకుంటున్నట్లు సమాచారం.

## అది కూడా రికార్డే?



ప్రస్తుతం వెస్టిండీస్, యూఎస్ వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచ కప్.. ఇక ప్రేక్షకులందరికీ కూడా ఎంతలా ఎంటర్టైన్మెంట్ పంచుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఎంతో అద్భుతంగా సాగుతూ ప్రేక్షకులందరినీ కూడా టీవీలకు అతుక్కుపోయేలా చేస్తుంది. ఇక ప్రతి మ్యాచ్ కూడా నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠ భరితంగానే సాగుతుంది. అయితే యుఎస్ లో ఉన్న స్లో పిచ్ లపై అగ్రశ్రేణి టీమ్స్ తడబడితే.. చిన్న టీమ్స్ మాత్రం అదరగొట్టేసాయి. దీంతో ఈ వరల్డ్ కప్ లో అందరు అంచనాలు కూడా తారుమారు అయ్యాయి. ఏకంగా పాకిస్తాన్, న్యూజిలాండ్ లాంటి అగ్రశ్రేణి టీమ్స్ లీగ్ దశతోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తే.. అమెరికా లాంటి జట్లు మాత్రం సూపర్ 8 దశకు చేరుకున్నాయి. అయితే ఈ వరల్డ్ కప్ సీజన్లో ఎంతో మంది ఆటగాళ్లు తమ బ్యాటింగ్ తో అదరగొట్టేసారు. సాధారణంగా టి20 ఫార్మాట్ అంటేనే భారీ స్కోరులకు కేరాఫ్ అడ్రస్ గా ఉంటుంది. ఇక ఎంతోమంది బ్యాట్స్మెన్లు విధ్వంసం సృష్టిస్తూ బౌలర్లతో చెడుగుడు ఆడేస్తూ ఉంటారు. కానీ ఈ టి20 వరల్డ్ కప్ లో పెద్దగా బ్యాట్స్మెన్ల ఆటలు సాగలేదు. స్లో పిచ్లపై అటు పరుగులు చేసేందుకు ఎంతగానో కష్టపడి పోయారు అని చెప్పాలి. దీంతో ఇప్పుడు ఈ వరల్డ్ కప్ పోరు ఫైనల్ వరకు చేరుకున్నప్పటికీ ఒక్క సెంచరీ కూడా నమోదు కాలేదు. ఎంతోమంది ఆటగాళ్లు హాఫ్ సెంచరీలు చేశారు తప్ప.. ఆ హాఫ్ సెంచరీలను సెంచరీలుగా మలచడంలో మాత్రం ఇబ్బంది పడ్డారు.

## షెఫాలీ డబుల్ సెంచరీ



భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. చెపాక్ స్టేడియంలో ఓపెనర్ షఫాలీ వర్మ(205) డబుల్ సెంచరీతో చెలరేగగా.. వన్డే సిరీస్లో రెండు సెంచరీలతో మెరిసిన స్మృతి మంధనా(149) భారీ శతకంతో మెరిసింది. జెమీమా రోడ్రిగ్స్(55) సైతం అర్ధ సెంచరీతో కదం తొక్కగా తొలిరోజు ఆటముగిసేసరికి టీమిండియా 4 వికెట్ల నష్టానికి 525 పరుగుల భారీస్కోర్ను నమోదు చేసింది. టాస్ గెలిచి కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకోవడంతో ఓపెనర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను చితక్కొట్టారు. మంధన్నాషఫాలీ కలిసి తొలి వికెట్కు 292పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది టెస్టుల్లో ఆల్టైమ్ రికార్డుగా నమోదైంది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఎడాపెడా షాట్స్ కొడ షఫాలీ అంతర్జాతీయ క్రికెట్లో తొలి ద్విశతకాన్ని నమోదు చేసింది. చివరకు 205 పరుగుల వద్ద రనౌట్ అయింది. అప్పటికీ టీమిండియా స్కోర్ మూడు వికెట్ల నష్టానికి 411పరుగులు. షెఫాలీ ఔటయ్యాక క్రీజ్లోకి వచ్చిన కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్(42నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(55)తో కలిసి వేగంగా ఆడింది. రోడ్రిగ్స్ అర్ధసెంచరీ పూర్తయ్యాక వెనుదిరిగినా.. రీచా ఘోష్(43నాటౌట్) జతగా హర్మన్ప్రీత్ సఫారీ బౌలర్లపై విరుచుకుపడి జట్టు స్కోర్ను 500 దాటించింది. వీళ్లిద్దరూ ఐదో వికెట్కు ఇప్పటికే 75 పరుగులు జోడించారు. దీంతో టీమిండియా తొలి రోజు ఆటముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 525 పరుగులు చేసింది.

### బట్లర్‌కు టీమిండియా పవర్ ఏంటో తెలిసొచ్చింది..

2022 టి20 వరల్డ్ కప్ లో భాగంగా ఆడిలైడ్ లో టీమ్ ఇండియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో ఇంగ్లాండ్ జట్టు ఏకపక్ష విజయాన్ని సాధించింది. టీమిండియా విధించిన 169 పరుగుల విజయ లక్ష్యాన్ని 17 ఓవర్ లోనే వికెట్ కోల్పోకుండా ఇంగ్లాండ్ జట్టు చేదించింది. బట్లర్ 86 , హేల్స్ 80 పరుగులు చేసి.. ఇంగ్లాండ్ జట్టుకు ఏకపక్ష విజయాన్ని కట్టబెట్టారు. నాడు ఇండియా పై విజయం సాధించడంతో బట్లర్ మైదానంలో ఊగిపోయాడు. టీమిండియా ఆటగాళ్లను గేలి చేశాడు. అయితే ఇంగ్లాండ్ ఒక్క ఓటమిని రుచి చూపిస్తే.. టీమిండియా అంతకుమించి అనేలాగా డబుల్ ఓటములను ఇంగ్లాండ్ జట్టుకు పరిచయం చేసింది.. వన్డే వరల్డ్ కప్ లో 100 పరుగుల తేడాతో విక్టరీ సాధించింది. గురువారం గయానా వేదికగా జరిగిన టి20 వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్లో 68 పరుగుల తేడాతో మట్టికరిపించింది. టీమిండియా ఇచ్చిన ఓటమి దెబ్బకు ఇంగ్లాండ్ కెప్టెన్ బట్లర్ కుంగిపోయాడు. మైదానంలో ముఖం చిన్న బుచ్చుకున్నాడు. మీడియా ముందుకు వచ్చి సరిగా మాట్లాడలేక.. విచారంగా వెళ్లిపోయాడు. టీమిండియాతో ఎదురైన ఓటమి నేపథ్యంలో బట్లర్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. కొద్దిరోజుల పాటు ఆటకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. “ఓటమి చాలా బాధించింది. ఇలా జరుగుతుందని అసలు అనుకోలేదు. ఇలాంటి పరిణామం ఏ ఆటగాడినైనా తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. ఓటమి తర్వాత తీవ్ర భావోద్వేగానికి గురయ్యానని” బట్లర్ మీడియా సమావేశంలో వెల్లడించాడు.

## బుమ్రా దెబ్బకు సాల్ట్ ఫ్యూజులు ఔట్..

టీమిండియాలో కీలక బౌలర్ ఎవరు అంటే ప్రతి ఒక్కరి నోటి నుంచి వచ్చేది బుమ్రా పేరు ఎందుకంటే దశాబ్ద కాలం నుంచి టీమిండియా తరఫున ఆడుతూన్న ఇటగాడు తన టాలెంట్ ఏంటో ఇప్పటికే నిరూపించుకున్నాడు.వరల్డ్ క్రికెట్లో అత్యుత్తమ బౌలర్ల లిస్టులో అతని పేరు ముందు వరుసలో వినిపిస్తూ ఉంటుంది అని చెప్పాలి. ఇక భారత జట్టుకు కీలక బౌలర్ గా మాత్రమే కాదు డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ గా కూడా కొనసాగుతున్నాడు. ఇక వరల్డ్ కప్ లాంటి పెద్ద టోర్నీలో కూడా భారత జట్టును విజయ తీరాలకు చేర్పించడంలో బుమ్రా ఎంతో కీలక పాత్ర వహిస్తూ ఉంటాడు అని చెప్పాలి. అయితే ఇక ఇప్పుడు వెస్టిండీస్ అమెరికా వేదికలుగా జరుగుతున్న టి20 వరల్డ్ కప్ 2024 ఎడిషన్ లో కూడా అదరగొట్టేస్తున్నాడు. తన అద్భుతమైన ప్రదర్శనతో టీమిండియా విజయాల్లో కీలకపాత్ర వహిస్తూ ఉన్నాడు అని చెప్పాలి. అయితే కొన్ని కొన్ని సార్లు బుమ్రా అద్భుతమైన బంతులను సంధిస్తూ బ్యాటర్ల మతి పోగుడుతూ ఉంటాడు అనే విషయం తెలిసిందే.కాగా కాక ఇటీవల టి20 వరల్డ్ కప్ లో భాగంగా ఇంగ్లాండ్ టీమిండియా మధ్య జరిగిన మ్యాచ్ లో కూడా ఇలాంటి బంతివేసి అదరగొట్టేశాడు. ఏకంగా గయానా వేదికగా ఇంగ్లాండ్తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో ఒక కళ్ళు చెదిరే బంతితో బుమ్రా ప్రత్యర్థి బ్యాట్స్మెన్ ను అవాక్కయ్యేలా చేశాడు.



## సౌతాఫ్రికాతో ఫైనల్ ఫైట్..

### టీమిండియా చేయాల్సింది ఇదే

2007లో.. ధోని సారథ్యంలో టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచింది. మరో పొట్టి ప్రపంచ కప్ కోసం 17 సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాచేలాగా ఎదురుచూస్తోంది. ఇక వన్డేల్లో విశ్వకప్ సొంతం చేసుకొని 13 సంవత్సరాలు దాటింది. ఈ గ్యాప్ లో రెండుసార్లు టైటిల్స్ గెలిచే అవకాశం వచ్చినప్పటికీ దురదృష్టం వెంటాడింది. ఈ నేపథ్యంలో ప్రపంచ కప్ ను మరోసారి దర్జాగా అందుకునేందుకు టీమిండియా కు అవకాశం వచ్చింది. అందుకే ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ టైటిల్ పట్టేయాలని అభిమానులు కోరుతున్నారు. రోహిత్ సేన ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికా పై గట్టి పట్టుదల ప్రదర్శించి, పొట్టి ప్రపంచ కప్ అందుకోవాలని కోరుకుంటున్నారు.. ఇక చోకర్స్ అనే ముద్రతో టి20 వరల్డ్ కప్ లో సంచలన ఆటతీరుతో ఫైనల్ లాగా వచ్చింది దక్షిణాఫ్రికా జట్టు. మరి ఈ రెండు జట్లలో విజేతగా నిలిచేది ఎవరనేది మరికొద్ది గంటల్లో తేలిపోతుంది. ఈ ప్రపంచ కప్ చరిత్రలో అటు టీమిండియా, ఇటు దక్షిణాఫ్రికా ఒక మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. టి20 ప్రపంచ కప్ చరిత్రలోనూ బహుశా ఇదే తొలిసారి. 2007లో ఆరంభ టి20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత భారత జట్టు పొట్టి





ఫార్మాట్లో మరోసారి విజేతగా ఆవిర్భవించలేకపోయింది. 2011లో వన్డే వరల్డ్ కప్ గెలిచి.. గత ఏడాది అజేయంగా ఫైనల్ దాకా వెళ్లినప్పటికీ చివరికి నిరాశ ఎదురయింది. అయితే ఈ రెండు ఫార్మాట్లలో అభిమానుల నిరీక్షణకు తెరదించాలని రోహిత్ శర్మ ఆధ్వర్యంలోని టీమిండియా ఉంది.


# కల్కి రిలీజ్ రోజు సరికొత్త ఫ్యాన్ వార్స్

సోషల్ మీడియాలో తెలుగు కుర్రాళ్లు ఫ్యాన్ వార్స్ చేయడానికి ఎప్పటికప్పుడు కొత్త టాపిక్స్ ఎంచుకుంటూ ఉంటారు. కొన్ని టాపిక్స్ చూసి.. వీటి మీద గొడవ పడతారా అని ఆశ్చర్యం కలుగుతుంది.అలాంటిదే ఇప్పుడు ఒక టాపిక్ తెలుగు నెటిజన్లను బాగా ఎంగేజ్ చేస్తోంది. నిన్ననే ప్రభాస్-నాగ్ అశ్విన్ 'కల్కి 2898 ఏడీ' మూవీ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రధానంగా సైన్స్ ఫిక్షన్ మూవీ అయినా.. అందులోకి మన పురాణ పాత్రలను కూడా తెలివిగా జొప్పించాడు దర్శకుడు నాగ్ అశ్విన్. మహాభారత కాలం నాటి అశ్వత్థాముడు ఇంకా బతికే ఉన్నట్లు చూపిస్తూ.. ప్రభాస్ చేసిన భైరవ పాత్ర కర్ణుడి అంశలో పుట్టినట్లు సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మహాభారత కథను అక్కడక్కడా టచ్ చేస్తూ వచ్చిన నాగ్ అశ్విన్.. చివర్లో కర్ణుడి పాత్రకు ఒక రేంజిలో ఎలివేషన్ ఇచ్చాడు. ఐతే ఇక్కడ అర్జునుడి పాత్రను తగ్గించి కర్ణుడికి ఎలివేషన్ చాలామందికి నచ్చలేదు. హీరో ఏ పాత్ర చేస్తే దాన్ని సినిమాల్లో ఎలివేట్ చేయడం మామూలే. ఈ చిత్రంలో కూడా అదే జరిగింది. ఐతే కర్ణుడు నిజంగా సినిమాలో పేర్కొన్నంత గొప్ప వీరుడు కాదని.. అర్జునుడి ముందు అతను నిలవలేదని సోషల్ మీడియాలో ఒక వర్గం యుద్ధానికి దిగింది. సినిమా అవసరాల కోసం చరిత్రను మార్చడం తప్పని ఆ వర్గం వాదిస్తోంది. ఈ క్రమంలోనే అర్జునుడి శక్తి సామర్థ్యాలు, అతను చేసిన యుద్ధాలు, తన దగ్గరున్న ఆయుధాల గురించి ఏకరువు పెడుతున్నారు. కర్ణుడు చేసిన తప్పిదాలు, మోసాల గురించి.. అలాగే అతను యుద్ధం నుంచి పారిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.





## విజయ్ మీద ఇంత హేట్రెడ్ ఎందుకు?



భారతీయ ప్రేక్షకులు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యధిక బడ్జెట్లో, అత్యంత భారీగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ఈ రోజే ప్రేక్షకులను పలకరించింది. ఇది మా సినిమా అని తెలుగు ప్రేక్షకులు గర్వంగా చెప్పుకునే అంశాలు సినిమాలో చాలానే ఉన్నాయి. కథాకథనాల్లో కొంచెం ఎత్తుపల్లాలున్నప్పటికీ.. టికెట్ డబ్బులను మించి వినోదాన్ని, నమ్మశక్యం కానీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ సినిమా అందిస్తోందనడంలో సందేహం లేదు. చాలా వరకు సినిమాకు పాజిటివ్ టాకే వస్తోంది. ఐతే ఈ సినిమాకు సంబంధించి ఎక్కువమంది విమర్శిస్తున్న విషయం.. అర్జునుడిగా విజయ్ దేవరకొండ క్యామియోనే. సినిమాలో అతడి పాత్ర కొంచెం ఆడ్‌గా అనిపించిందని.. అర్జునుడి పాత్రలో తన గెటప్, అలాగే డైలాగ్ డెలివరీ బాలేదని మెజారిటీ ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. ఐతే విజయ్ అర్జునుడి పాత్రకు సూట్ కాలేదని అని అంటే ఓకే కానీ.. సోషల్ మీడియాలో ఉదయం నుంచి అతడి మీద జరుగుతున్న దాడి మాత్రం ఆక్షేపణీయమే. కేవలం విమర్శించడం కాకుండా.. అతడి మీద అకారణ ద్వేషం చూపిస్తున్నారు చాలామంది. తెలంగాణ టచ్‌తో సాగే విజయ్ స్లాంగ్.. ఏ పాత్ర చేసినా దాంతోకి చొచ్చుకుని వచ్చేస్తుందనే ఒక అభిప్రాయం ఉంది. 'కల్కి'లో అర్జునుడి పాత్రలోనూ అది కొట్టొచ్చినట్లు కనిపించిందనేది చాలామంది విమర్శ. కానీ ఈ విషయాన్ని మరీ భూతద్దంలో చూపిస్తూ.. విజయ్‌ను అదే పనిగా ట్రోల్ చేస్తున్నారు. తన వల్లేదో సినిమా మొత్తం చెడిపోయిందన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఐతే ఈ బ్యాచ్ విజయ్‌ని టార్గెట్ చేయాలని ముందే ఫిక్సయి థియేటర్లలోకి అడుగు పెట్టిందా.. పనిగట్టుకుని సోషల్ మీడియాలో అతడిని డౌన్ చేయాలని చూస్తోందా అనే సందేహాలు కలుగుతున్నాయి సోషల్ మీడియాలో ట్రోలింగ్ డోస్ చూస్తుంటే.

## మళ్లీ సినిమాల మీద

### ఫోకస్ చేస్తున్న కంగనా

ఎన్నికల హడావిడి ముగియటంతో మళ్లీ ల మీద ఫోకస్ చేశారు కంగనా రనౌత్. తను స్వయంగా డైరెక్ట్ చేసిన కాంట్రవర్షియల్ మూవీ ఎమర్జెన్సీ రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు.అంతేకాదు ఆ తరువాత చేయబోయే ల విషయంలోనూ క్లారిటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. బాలీవుడ్ కాంట్రవర్షియల్ బ్యూటీ కంగనా రనౌత్ మళ్లీ ఫిలిం సర్కిల్స్‌లో ట్రెండ్ అవుతున్నారు. నిన్న మొన్నటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్న ఈ బ్యూటీ, తిరిగి ఫోకస్‌ను ల మీదకు షిఫ్ట్ చేశారు.ఎన్నికల హడావిడి ముగియటంతో మళ్లీ ల మీద ఫోకస్ చేశారు కంగనా రనౌత్. తను స్వయంగా డైరెక్ట్ చేసిన కాంట్రవర్షియల్ మూవీ ఎమర్జెన్సీ రిలీజ్ డేట్‌ను లాక్ చేశారు. అంతేకాదు ఆ తరువాత చేయబోయే ల విషయంలోనూ క్లారిటీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. బాలీవుడ్ కాంట్రవర్షియల్ బ్యూటీ కంగనా రనౌత్ మళ్లీ ఫిలిం సర్కిల్స్‌లో ట్రెండ్ అవుతున్నారు. నిన్న మొన్నటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్న ఈ బ్యూటీ, తిరిగి ఫోకస్‌ను ల మీదకు షిఫ్ట్ చేశారు. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఎమర్జెన్సీ ను సెప్టెంబర్ 6న రిలీజ్ చేస్తున్నట్టుగా వెల్లడించారు. యాక్చువల్‌గా ఎమర్జెన్సీ ఎన్నికలకు ముందే రిలీజ్ కావల్సి ఉంది. ఆ ప్లాన్‌తోనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేశారు.కానీ ఎందుకు మనసు మార్చుకున్నారో తెలియదు గానీ రిలీజ్ వాయిదా వేశారు. ఇప్పుడు ఎంపీగా గెలిచిన తరువాత ఎమర్జెన్సీని ఆడియన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఈ తో పాటు ఆల్రెడీ ఎనౌన్స్ అయిన మిగతా ప్రాజెక్ట్స్ మీద కూడా ఫోకస్ చేస్తున్నారు క్వీన్. సీత ది ఇన్‌కార్నేషన్ పేరుతో మైథలాజికల్ మూవీని ఎనౌన్స్ చేశారు కంగనా.

## డెబ్యూ దర్శకుడికి వెంకటేష్ ఛాన్స్

విక్టరీ వెంకటేష్ డెబ్యూ దర్శకులకు చాలా అరుదుగా అవకాశాలు ఇస్తుంటారు. కథ, నెరేషన్ బలంగా ఉంటే తప్ప గ్రీన్ సిగ్నల్ రాదు. అలా అందుకున్న వాళ్లలో జయంత్ సి పరాంజీ ప్రేమించుకుందాం రా, తిరుపతి స్వామి గణేష్ సూపర్ హిట్స్ ఇచ్చారు.ఆ తర్వాత మళ్ళీ తెరంగేట్రం డైరెక్టర్లకు ఛాన్స్ ఇచ్చిన దాఖలాలు లేవు. మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత ఒక యువ రచయిత వెంకీని మెప్పించాడని ఇన్ సైడ్ టాక్. సామజవరగమనకు రచయితలుగా పని చేసిన వాళ్ళలో నందు ఇటీవలే సురేష్ బాబుతో పాటు వెంకటేష్ కి కథ చెప్పి ఓకే చేయించుకున్నాడని తెలిసింది. స్క్రిప్ట్ కూడా రెడీ అవుతోందట.ఇది కార్యరూపం దాలిస్తే మంచిదే. ప్రస్తుతం వెంకటేష్ రానా నాయుడు సీజన్ 2 షూటింగ్ లో బిజీగా ఉన్నారు. దీంతో పాటు సమాంతరంగా మూడో భాగం కూడా తీస్తున్నారనే టాక్ ఉంది కానీ ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. జూలై మొదటి వారం దిల్ రాజు నిర్మాతగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో కొత్త సినిమా మొదలవుతుంది. 2025 సంక్రాంతికి విడుదల చేయాలనే లక్ష్యంతో పక్కా ప్లానింగ్ తో అయిదు నెలల్లో పూర్తి చేయబోతున్నారు. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించబోయే ఈ మూవీలో ఇంకో కథానాయికను ఎంపిక చేయాల్సి ఉంది. లాంచింగ్ రోజున పూర్తి వివరాలు ప్రకటించబోతున్నారు. దీని తర్వాత ఫైనల్ వెర్షన్ తో కనక మెప్పిస్తే నందు మెగా ఫోన్ చేపట్టవచ్చు. సీరియస్ జానర్ ని ట్రై చేద్దామని ఎన్నో ఆశలు పెట్టుకున్న సైంధవ్ తీవ్రంగా నిరాశపరచడంతో వెంకీ తిరిగి ఎంటర్ టైన్మెంట్ వైపు వచ్చేలా చూసుకుంటున్నారు.





## మారేడు మిల్లిలో స్వయంభూ

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'. ఈ సినిమాకి సంబంధించి కొత్త షెడ్యూల్ మారేడు మిల్లిలోని అందమైన లోకేషన్స్‌లో ప్రారం భమైంది. మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్ పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు నెరేటివ్‌కి కీలకం, ఛాలెంజ్‌తో కూడిన లాండ్ స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నిఖిల్ నటిస్తున్న తన 20వ సినిమా కావడంతో దీన్ని గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌గా ప్రేక్షకులకు అందించాలనే లక్ష్యంతో చిత్ర బృందం ఉంది. ఇందులో నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల ఆయన అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్‌ని తెరపైకి తీసుకొస్తోంది. ఈ మూవీలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి నిర్మాతలు: భువన్, శ్రీకర్, సమర్పణ: ఠాగూర్ మధు, సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: సెంథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాకరన్, సహ నిర్మాతలు: విజరు కామిశెట్టి, జిటి ఆనంద్.



Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

ఆదివారం 30 జూన్ 2024

రంగారెడ్డి
వికారాబాద్-మేడ్చల్
www.prajaswaramdaily.com



# మెట్టపైర్లకు ప్రాణం పోసిన వరుణుడు





**వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం**
**కోలుకోనున్న పత్తి, కంది, పెసర పంటలు**

**వికారాబాద్, జూన్ 29(ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లాలోని తాండూరు, వికారాబాద్ కోడంగల్ పరిగి నియోజకవర్గాల పరిధిలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఓ మోస్తారు వర్షం కురువగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వికారాబాద్ జిల్లాలో దాదాపు 5 లక్షల 75 వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు వర్షాధారంగా మెట్ట పంటలు సాగు చేస్తారు. వీటిలో జిల్లాలో ప్రధానమైన పంటలుగా పత్తి, కంది పంటలు సాగవుతున్నాయి. జూన్ మొదటి వారంలోనే వర్షాలు ఆశాజనకంగా కురవడంతో రైతులు ముఖ్యంగా పత్తి పంటను ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకున్నారు. ఎత్తుకున్నారు. 60 రోజుల్లో చేతికి వచ్చే పెసర 90 రోజుల్లో వచ్చే మినుము పంటలను కూడా రైతులు ఎక్కువ విస్తీర్ణంలో విత్తుకున్నారు. గతంలో కంది పంట పండించే రైతులు రక్తాన్మాయంగా ఎక్కువగా పత్తి పంటలు జిల్లాలో సాగు చేస్తున్నారు. జిల్లాలోని తాండూరు, కొడంగల్ ప్రాంతాల్లో ఎక్కువగా పంది పంటను సాగు చేస్తున్నారు. తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలంలో అత్యధిక విస్తీర్ణంలో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఆ తర్వాత జిల్లాలోని మర్పల్లి, మోమిన్పేట,నవాబు పేట, తాండూరు మండలాల్లో పత్తి పంటను అధిక విషయంలో రైతులు సాగు చేస్తున్నారు. ఒక ఎకరం విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేసేందుకు దాదాపు ఎకరానికి రూ. 50, 000 ఖర్చు చేస్తున్నారు. అలాగే పంది పంటకు ఎకరానికి దాదాపు రూ. 20 వేలు పెట్టుబడిగా వ్యయం చేస్తున్నారు. మార్కెట్లో గత సీజన్లో కంది పంటకు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. పత్తి పంటను దాదాపు 1,50,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తుండగా కంది పంటను 1,04,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

**20 రోజుల దశలో ఉన్న పత్తి, కంది పంటలు**

సాగులో ఉన్న ప్రధాన పంటలైన కంది, పత్తి పంటలు దాదాపు 20 రోజుల దశలో ఉన్నాయి. నెలరోజులుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా 5.75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మట్ట పంటలు సాగు చేయవలసి ఉండగా ఇప్పటివరకు కేవలం 1,90,000 ఎగరాల విస్తీర్ణంలోనే పంటలు సాగు విత్తుకున్నారు . ఇందులో కూడా పత్తి,కంది వంటి ప్రధాన పంటలే ఉన్నాయి. దీంతో శనివారం కురిసిన భారీ వర్షం జిల్లాలోని మట్ట పంటలకు ఊరట కలిగించినట్లు అయింది. మరో వారం పది రోజులు వర్షాలు కురవకుండా అప్పటివరకు కురిసిన వర్షం సరిపోతుందని రైతులు చెప్పారు. వేసేందుకు ఎదురుచూస్తున్న రైతులు మాత్రం భావి వర్షం కురిస్తేనే వరి నాట్లు మొదలవుతాయని చెబుతున్నారు.

# అన్ని రంగాల్లో విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలి

**శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్**
**హృదయ రెడ్డి**

**అబ్దుల్లాపూర్మెట్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఇంజనీరింగ్ అభ్యసించే విద్యార్థులు ఇప్పటినుంచి అన్ని రంగాలలో అవగాహన కల్పించుకోవాలని శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ అనంతుల హృదయ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే సాగర్ అన్నారు. తట్టి అన్నారం పరిధిలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్ నక్షత్ర హాస్పిటల్ సూట్స్ కేర్ నెట్వర్క్ తో పాటు శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో కంప్రెషన్స్ ఓన్లీ లైఫ్ సపోర్ట్ (సి ఓ ఎల్ ఎస్) అండ్ గోల్డెన్ అవర్ డ్రామా కేర్ అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్రతికే అర్హత ఉన్నాయే ఒక్క ప్రాణం పోకూడదని నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు అదేవిధంగా కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాలలో విద్యార్థులు రాణించాలని సూచించారు ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన నక్షత్ర హాస్పిటల్స్ సీఈవో ఎండి డాక్టర్ సోమశేఖర్ రెడ్డి కి కళాశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాగలత నక్షత్ర హాస్పిటల్స్ మార్కెటింగ్ ఆఫీసర్ మహబూబ్ భాషా మేనేజర్ హర్ష తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పర్యాటక అభివృద్ధికి రూ.110 కోట్ల నిధులు

**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి**

**వికారాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా పేదలకు ఉపాధి అవకాశాలు కలిగేలా ఉండాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని స్టేట్ ఛాంబర్లో అనంతగిరి పర్యాటక అభివృద్ధిపై చేపట్టాల్సిన పనులపై అటవీ, దేవాదాయ, మిషన్ భగీరథ, భూగర్భ జలాల, మున్సిపల్ విభాగాల అధికారులతో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి శాసనసభ సభాపతి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... జిల్లాలో పర్యావరణ పర్యాటక అభివృద్ధికి స్వచ్ఛ దర్శన్ పథకం కింద రూ.110 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఇట్టి నిధులతో 213 ఎకరాల్లో పనులు చేపట్టేందుకు ప్రణాళికల రూపొందించారని ఆయన సభాపతి తెలిపారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి నిధులు వృధా చేయకుండా అవసరమైన పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఖర్చుతో చేపడుతున్న పనులతో పేదలకు ఉపాధి కలిగేలా ఉండాలని అదేవిధంగా ఆదాయ వనరులపై నివేదిక రూపొందించాలని ఆయన






సూచించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చెట్లను ఎక్కువగా తొలగించకుండా అభివృద్ధి పరచాలని తెలిపారు. ఏ ప్రాజెక్టులకు ఎంతెంత ఖర్చు పెడతారో స్పష్టమైన నివేదికలను అందించాలని సభాపతి సూచించారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి రూ.225 కోట్లు మంజూరైనప్పటికీ 25 కోట్లతోనే అభివృద్ధి పనులు చేశారని ఆయన తెలిపారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ వల్ల కోట్ పల్లి ప్రాజెక్టు లో బోటింగ్ చేయడం వల్ల పర్యాటకుల సందడి పెరిగిందని , దీనివల్ల స్థానికులకు ఉపాధితోపాటు హైదరాబాదు నుండి వికారాబాద్ వరకు రహదారులకు ఇరువైపులా ఎన్నో హొటల్లు వెలిశాయని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా స్థానికులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు ఉండాలన్నారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో జిల్లాలోని పలు ప్రాంతాలు అభి వృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. జిల్లాలోని అనంతగిరి ప్రాంత అభివృద్ధి తో పాటు కోట్ పల్లి, సర్పన్ పల్లి , శివసాగర్, లక్నాపూర్ ప్రాజెక్టులు, దామగుండం ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. పర్యావరణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టే వివిధ పనుల వివరాలను ఎల్ అండ్ టీ ప్రాజెక్ట్ మేనేజర్ సుమతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రేణుక, ఇఇ సుందర్, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డివైఎస్ఓ హనుమంతరావు, మత్స శాఖ అధికారి సౌజన్య, దేవాదాయ శాఖ అధికారి నరేందర్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా ఎండి యూసఫ్

**ఇల్లందు, జూన్ 29 (ప్రజాస్వరం) :**

అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాగర్ పదవీ విరమణ పొందారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ గా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యండి యూసఫ్ ను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు నియమించారు. ఈ విరమణ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి బి. సులోచనారాణి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఇందులో సిబ్బంది ఎస్కే చాంద్ పాషా, అశోక్ బాబు, శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు..

## చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు

**మంథని, జూన్ 29 (ప్రజాస్వరం) :**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధి బ్రాహ్మణ పల్లిలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో రామగుండం సీఐ అజయ్ బాబు అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఆధ్వర్యంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని సూచించారు. ఖని1, 2టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చ ల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు వివరాలకు ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రాఘ వేంద్ర నగర్ కాలనీలో వీరేంద్ర చౌహన్(48) వృత్తిరీత్యా స్థానికంగా ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. శు క్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి

**ఎంపీ ఈటల రాజేందర్**

**మేడ్చల్, జూన్ 29 (ప్రజాస్వరం) :**





గుండ్లపోచంల్లి మున్సిపల్ కమిషనర్ వేముల రాములు పదవి విరమణ కార్యక్రమం గుండ్లపోచంపల్లిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ ఈటల రాజేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కమిషనర్ రాములు దంపతులను సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థినులు సాంస్కృతిక నృత్యాలతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో అధికారిగా తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. కమిషనర్ రాములు నిజాయితీ గల అధికారిగా గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు అవార్డులు అందుకున్నడని ఎంపీ గుర్తు చేశారు. అధికారిగా రాములుకు ఉన్న అనుభవం, పరిజ్ఞానం సమాజానికి సంపూర్ణంగా ఉపయోగపడాలని ఆశిస్తున్నట్లు ఈటల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్,కౌన్సిలర్లు భేరి బాలరాజు,వీణ సురేందర్ గౌడ్,అమరం హేమంత్ రెడ్డి,అమరం జైపాల్ రెడ్డి,అమరం సరస్వతి మోహన్ రెడ్డి,సముద్రాల హంసా రాణి కృష్ణ గౌడ్,దొడ్ల మల్లికార్జున్, రజిత వెంకటేష్ ముదిరాజ్, సాయి పేట శ్రీనివాస్,రాజకుమారి సుధాకర్,కో ఆప్షన్ సభ్యుడు బట్టి కాడి దేవేందర్.. మున్సిపల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని చులకనగా మాట్లాడిన అసదుద్దీన్ ఓవైసీ

**వెంటనే పదవీ నుంచి తొలగించాలి**
**తాండూరులో బీజేపీ నాయకులను నిరసన**

**తాండూరు, జూన్ 29 (ప్రజాస్వరం) :**



పదవి ప్రమాణ స్వీకారం పార్లమెంటులో ఇటీవల ఎంఐఎం నేత, హైదరాబాద్ ఎంపీ అసదోద్దీన్ ఓవైసీ పాలస్తీనా జిందాబాద్ అంటూ నినాదాలు చేయడాన్ని వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బిజెపి నాయకులు తీవ్రంగా తప్పు పట్టారు. ఈ మేరకు వారు తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం మధ్యాహ్నం నిరసన వ్యస్తం చేశారు. ఈ సందర్భంగా వారు అసదుద్దీన్ ఓవైసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్తో పాటు నేతలు హాజరై అసదోద్దీన్ ఓవైసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా పలువురు బిజెపి నాయకులు ప్రసంగిస్తూ ఎంపీగా గెలిచిన అసదోద్దీన్ ఓవైసీ పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేస్తూ జై పాలస్తీనా అనడం దేశద్రోహ చర్య అని పేర్కొన్నారు. భారత దేశంలో ఉంటూ ఇతర దేశానికి జై కొట్టడాన్ని విడ్డూరంగా ఉందని విమర్శించారు. అసదోద్దీన్‌పై భారత రాజ్యాంగ విలువలను చులకన చేశారని, వెంటనే ఈయన ను పార్లమెంట్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై చర్యలు తీసుకోవాలని వారు తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సాహు శ్రీలత లక్ష్మీకాంత్, నాయకులు పూజారి పాండు, పట్టణ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ధర్నా

**మంచిర్యాల, జూన్ 29 (ప్రజాస్వరం) :**

మంచిర్యాలలోని హమాలివాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని శనివారం విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండడంతో విద్యార్థులకు సరైన బోధన జరగడం లేదన్నారు. తాగునీరు, బాత్రూంలు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## వరంగల్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**పరకాల, జూన్ 29 (ప్రజాస్వరం) :**

వరంగల్ జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేరుకున్నారు. మొదటగా ఎలీప్యాడ్ ద్వారా జిల్లాకు చేరుకున్న ముఖ్యమంత్రి గీసుగొండ మండలం శాయంపేట శివారులోని టెక్స్ టైల్స్ పార్క్ వద్ద హెలిప్యాడ్ కు సీఎం చేరుకున్నారు. జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, , ఎమ్మెల్యేలు ఘనంగా స్వాగతం పలికారు. టెక్స్టైల్ పార్కు నుండి వరంగల్ అనుమకొండ నగరంలో పలు కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# అంకితభావంతో పని చేసిన ఉద్యోగులకు గుర్తింపు

వికారాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :

సుదీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్‌కు సేవలు అందించి శనివారం పదవి విరమణ పొందిన సబ్ ఇన్స్పెక్టర్‌లు ఎం. హతీరామ్, ఏ.నర్సింహులు, ఎండీ యునుస్‌ల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న అధికారులను శాలువాలు , పూల మాలలు బొకేలతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుంది, ముగ్గురు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం,



తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని, పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుంది. పదవి విరమణ పొందుతున్న ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ పొందిన ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ అధికారులు ఎం హతీరామ్ 1989 సంవత్సరం లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏ. నర్సింహులు 1989 సంవత్సరం లో ఉమ్మడి మెదక్ జిల్లాలో యునుస్ 1984 సంవత్సరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ మరియు ఎస్ఐలుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు రకాలుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యూ.రవీందర్ రెడ్డి, పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి ,తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్, అధికారుల కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

**జిల్లా జిల్లా కలెక్టర్లు కలసిన ఎస్పీ నారాయణరెడ్డి..**

నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కే.నారాయణ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్యే రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 29 (ప్రజాస్వరం) :



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వచ్చే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని పెద్ద అంబర్పేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి (చింటూ) అన్నారు. ఈమేరకు శనివారం పెద్ద అంబర్పేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఏకైక కాంగ్రెస్ అభ్యర్థి మాల్రెడ్డి రంగారెడ్డి అని, ఆయనకే మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడవాలంటే మల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే సాధ్యమవుతుందని అన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా ఉన్నాయని అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలు మన్ననలు పొందాలని, ఇందుకోసం మంత్రి పదవి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్రెడ్డి రంగారెడ్డి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయేందుకు అభివృద్ధి పనులు ఉంటాయని ఎలాగైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చేందుకు తోడ్పాటు అందించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేయాలని నిరసన

బెల్లంపల్లి, జూన్ 29 (ప్రజాస్వరం) :

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో 14 శాతం ప్రాతినిధ్యం కూడా లేదన్నారు.

## డీఎస్ మృతికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సంతాపం

చెన్నూరు, జూన్ 29 (ప్రజాస్వరం) :

మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు.

## వచ్చే నెల ఒకటిన శనివారం వారసంతకు వేలం

సిర్పూర్, జూన్ 29 (ప్రజాస్వరం) :

తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత కు మండల కేంద్రంలోని ఐబీ వద్ద వచ్చే నెల ఒకటిన ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు కొత్తపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి లు తెలిపారు. ఆసక్తి గలవారు వేలం ధరావత్తు కూరగాయల సంత కు 25000/- మేకల సంత ధరవతు 50, 000/-గ్రామపంచాయతీ వసూల్ సిబ్బందికి చెల్లించాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

ఆసిఫాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కొమురం భీం జిల్లా డీఈఓ కార్యాలయ ఇంచార్జ్ స్వామికి ఏబీవీపి నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ మల్రాజు నవీన్ మాట్లాడుతూ. సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణి చేసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## మండల వికలాంగుల యూనియన్ ఏర్పాటు

రామగుండం, జూన్ 29 (ప్రజాస్వరం) :

సుల్తానాబాద్ మండల వికలాంగుల యూనియన్ ను ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముదిగంటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో వికలాంగులకు సంఘ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మేకల రాజయ్య, పెగడ రాజమౌళి, కదారి కిషన్ రావు, పద్మ, దామోదర్, మండల వికలాంగుల సభ్యులు పాల్గొన్నారు.

## బంజారా సమ్మేళనం జయప్రదం చెయ్యండి



డోర్నకల్, జూన్ 29 (ప్రజాస్వరం) :

మహబూబాబాద్ జిల్లాలో న్యాయవాదులను శనివారం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కోఆర్డినేటర్ బోడ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జులై 1న హైదరాబాద్ లో జరిగే ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ బంజారా సమ్మేళనం జయప్రదం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భూక్య మోహన్, రాజేష్, బట్టు కృష్ణ, బాదావత్ చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

పరకాల, జూన్ 29 (ప్రజాస్వరం) :

సంగెం మండల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండి ఆదుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని గవిచర్ల, ఎల్గూర్ స్టేషన్, ఏల్గూర్ రంగంపేట గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన గుల్లపల్లి సాయిలు, గుళ్ళపల్లి కుమార్ బోల్ల కుమార్, బోనాల కృష్ణమూర్తి, ఆశ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.

## గ్రామం బోర్డు కింద పడ్డ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు

పాలకుర్తి, జూన్ 29 (ప్రజాస్వరం) : మహబూబాబాద్ జిల్లా శనిగపురంలో శనివారం ఊరికి ముందు గ్రామ బోర్డు కింద పడ్డ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అటువైపు వెళుతున్న జిల్లా అధికారులు చూసి చూడనట్టు వెళ్తున్నారె తప్ప ఆ ఊరు బోర్డు కు మోక్షం కలగడం లేదు, ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టు కనబడుతుంది. ఇప్పటికైనా ఊరు బోర్డు అందరికీ కనిపించేలా ఉండాలని స్థానికులు తెలిపారు.

## కాజిపల్లి కాలుష్య సమస్యపై మంత్రిని కలిసిన జేఏసీ సభ్యులు



సంగారెడ్డి, జూన్ 29 (ప్రజాస్వరం) :

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలోని కాలుష్య సమస్యపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శనివారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. కాలుష్య సమస్య నుంచి పారిశ్రామిక ప్రజలను విముక్తి చేయాలని కోరుతూ పర్యావరణ ఉద్యమకారుడు దండే రమాకాంత్ ఆధ్వర్యంలో జేఏసీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న కోడెల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

జగిత్యాల, జూన్ 29 (ప్రజాస్వరం) :

వేములవాడ రాజన్న కోడెల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని శనివారం బిజెపి ఆద్వర్యంలో ఈవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. దేవాదాయ శాఖ ముందు వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. కాపాడాలి కాపాడాలి హిందువుల, రాజన్న భక్తుల మనోభావాలు బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్ బాబు అన్నారు. అధికారులు నిర్లక్ష్య వైఖరితోనే కోడెలు మృత్యువాత పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధర్మపురి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ధర్మపురి, జూన్ 29 (ప్రజాస్వరం) :

జ్యేష్ఠ బహుళ అష్టమి శనివారం సందర్భంగా ధర్మపురిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. వేకువజామునే వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన ముందుగా గోదావరి నదిలో స్నానం ఆచరించి, ప్రధాన ఆలయంలో గల నరసింహుడిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## మృతడి కుటుంబానికి కొప్పుల పరామర్శ

కోరుట్ల, జూన్ 29 (ప్రజాస్వరం) :

వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంగుల నగేష్ తండ్రి గంగుల సత్తయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మాజీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగుల అశోక్, పార్టీ అధ్యక్షుడు చల్లారి రాంచందర్, మూగల సత్యం, జూపాక కుమార్ తదితరులు ఉన్నారు.

## పట్టుదలతో చదివితే విజయాలు

కొత్తగూడెం, జూన్ 29 (ప్రజాస్వరం) :

విద్యార్థులు ఏకాగ్రత, పట్టుదలతో చదివితే విజయాలు సొంతం కావడంతోపాటు ఇతరులకు మార్గదర్శకంగా నిలవొచ్చని భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్ తెలిపారు. ఇల్లెందు మండలం పోలంపల్లికి చెందిన రవికుమార్ ఐఐటీ ముంబైలో సీటు సాధించగా పీఓ ఆయనకు లాప్ టాప్ అందించారు. అలాగే ఇతర ఐఐటీల్లో ఎమ్మెస్సీ సీట్లు సాధించిన లిఖిత, శ్రావణి, వాసవి లను పీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డెవిడ్ రాజ్, డీడీ మణెమ్మ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి ఇన్వర్టర్ వితరణ

పినపాక, జూన్ 29 (ప్రజాస్వరం) :

పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్న అభ్యర్థులు కోసం శాఖ గ్రంథాలయానికి చర్ల పోలీస్ స్టేషన్ నుండి ఏర్పాటు చేసిన ఇన్వర్టర్ ని సద్వినియోగపరుచుకోవాలని చర్ల సీఐ రాజువర్మ సూచించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్న తరుణంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు, విద్యార్థుల విన్నపం మేరకు ఇన్వర్టర్, బ్యాటరీ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సిరెడ్డి, గ్రంథపాలకుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అశ్వారావుపేట, జూన్ 29 (ప్రజాస్వరం) : వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ బొడ్డు అశోక్ అన్నారు. పోలీస్ సేవా కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన ముల్కనాపల్లి గ్రామ ప్రజలకు దోమ తెరలు, సోలార్ లైట్స్, యువతకు వాలీబాల్ కిట్ లను సిఐ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కేశవ్, గణేష్, పోలీసులు శంకర్, పృథ్వి, శివ, నరేంద్ర, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
ఆదివారం 30 జూన్ 2024
మెదక్
సంగారెడ్డి-సిద్దిపేట
www.prajaswaramdaily.com


# ట్రబుల్ షూటర్ రాజీనామా తప్పదా



మెదక్, జూన్ 29 (ప్రజాస్వరం) :

మాజీ మంత్రి హరీశ్ రావు అతి విశ్వాసానికి పోయి చిక్కుల్లో చిక్కుకున్నట్లయింది. ఆయన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి రెడీ ఉండాలంటూ కాంగ్రెస్ నుంచి సవాళ్లు ప్రారంభమయ్యాయి. రైతులు తీసుకున్న రెండు లక్షల రూపాయల రుణాన్ని ఏకకాలంలో రద్దు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం రెడీ అయింది. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో రైతు రుణమాఫీపై నిర్ణయం తీసుకుంది. ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమయిందని స్వయంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే రుణమాఫీ విధివిధానాలపై ఇంకా నిర్ణయానికి రావాల్సి ఉంది..జులై ఒకటో తేదీ నుంచి రైతుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రులు కూడా చెబుతున్నారు. దీంతో ఎన్ని కష్టాలకు ఓర్చుయినా రుణమాఫీ చేయాలన్న ధృఢ నిశ్చయంతో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లే కనపడుతుంది. అయితే విధివిధానాల విషయంలో రేవంత్ సర్కార్ ఏ నిర్ణయం తీసుకున్నా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. పేదరైతులకు రుణమాఫీని చేయడం అందరూ హర్షిస్తారు. అంతే తప్ప కోటీశ్వరులైన వారికి, పదుల ఎకరాలున్న వారికి రుణమాఫీ చేసినా ప్రయోజనం ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రైతుల్లో పేదలను గుర్తించి సాగు చేసే రైతులకే ఈ రుణమాఫీ పథకాన్ని ఏకకాలంలో వర్తింప చేస్తే ఎవరూ పెద్దగా అభ్యంతరం పెట్టరు. విమర్శలు చేయడానికి కూడా అవకాశం ఉండదన్నది కాంగ్రెస్ నేతల భావనగా ఉంది.తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఆగస్టు 15వ తేదీ లోపు రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఒట్టేసి మరీ అనేక ప్రాంతాల్లో ఆయన హామీ ఇచ్చారు. అయితే దీనిని ఎన్నికల స్టంట్ గా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీసుకున్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. అంతటితో ఆగలేదు. నేరుగా అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి తన రాజీనామా లేఖను మీడియా ప్రతినిధులకు ఇచ్చారు. అంటే రుణమాఫీ రేవంత్ సర్కార్ చేయదన్న గట్టి నమ్మకంతోనే హరీశ్ రావు అంతటి పెద్ద నిర్ణయాన్ని తీసుకున్నారనే అనుకోవల్సి ఉంటుంది. స్పీకర్ ఫార్మాట్ లో ఇవ్వలేదని అప్పుడే కాంగ్రెస్ నేతలు విమర్శించినా అందుకు కూడా సిద్ధమేనని ఆయన ప్రకటించారు.ఇప్పుడు జులై నుంచి రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు పదిహేను నాటికి ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమయింది. నిజంగా అదే జరిగితే హరీశ్ రావు తన మాటకు కట్టుబడి రాజీనామా చేస్తారా? లేదా? అన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ తో సహా అన్ని స్థానాల్లో ఓటమి పాలు కావడంతో బీఆర్ఎస్ నేతలు కొంత ఆలోచనలోపడ్డారు. మరి చేసిన సవాల్ కు హరీశ్ రావు కట్టుబడి ఉంటారా? లేదా? రుణమాఫీలో వారికి చేయలేదు.. వీరికి చేయలేదంటూ తన రాజీనామా ప్రకటనను వెనక్కుత తీసుకుంటారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే ఉంది. మొత్తం మీద హరీశ్ రావు ఆవేశంతో చేసిన ప్రకటనతో అడ్డంగా ఇరుక్కుపోయినట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఘర్షణకు కారణం పోలీసుల అత్యుత్సాహమే

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్**



మెదక్, జూన్ 29 (ప్రజాస్వరం) :

ఘర్షణకు కారణం పోలీసుల అత్యుత్సాహమేనని ఇలాంటి ఘర్షణలు చోటు చేసుకోవడం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రం బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవధ జరగకుండా చూడాలని బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం నాయకులు ముందుగానే పోలిస్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కూడా చెక్ పోస్ట్ ల్లో తనిఖీలు చేయకపోవడం తోనే బీజేవైఎం కార్యకర్తలు తనిఖీలు చేసి పోలీస్ ఉన్నతాధికారులకు సైతం సమాచారం ఇచ్చినప్పటికీ కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. మొదటగా గోరక్షకులపై దాడి చేసినప్పుడు చట్టాన్ని అతిక్రమించకూడదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వచ్చినప్పుడు కనీసం ఫిర్యాదును స్వీకరించే పరిస్థితిలో పోలీసులు స్థాయిలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఒక వర్గం వారు తమపై రాళ్ల దాడి చేస్తుంటే మరోవైపు పోలీసులు తమపైనే లాఠీ చార్జ్ చేయడం ఏంటని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా ఎక్కడున్నామో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ ఘర్షణ సంబంధించిన పూర్తి బాధ్యత పోలీసులు, స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. ఘర్షణ లో లేని అమాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసంమన్నారు. అక్రమ అరెస్టులను బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ విషయాన్ని మాట్లాడడానికి వెళ్లిన తమపై ఏ 1, ఏ 2 గా కేసులు పెట్టడం ఏంటి అన్నారు. ఘటనకు బాధ్యులను శిక్షించాలని ఫిర్యాదు చేస్తే మొదటగా మమ్మల్ని అరెస్ట్ చేయడం ఏంటన్నారు. పోలీసుల తప్పు లేకుంటే వారిని ఎందుకు బదిలీ చేశారని అన్నారు. తమకు చట్టం మీద నమ్మకం ఉందని గౌరవిస్తామని చివరికి న్యాయం గెలుస్తుందని నమ్ముతామన్నారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్వచ్ఛందంగా బంద్ చేస్తుంటే రోడ్డుపై వెళ్తున్న హిందూ యువకులను ఇబ్బందులు పెడుతూ అక్రమ కేసులు పెట్టడం సబబు కాదన్నారు. దీనికి సమాధానం చెప్పి నిజం రాబట్టేంత వరకు బిజెపి ఆధ్వర్యంలో నిలదీస్తూ ప్రశ్నిస్తూ ఉంటామని అన్నారు. మీ అక్రమ కేసులకు హిందువులు భయపడ్డారని హిందువులంతా కూడా జాగృతమై ఉన్నారని, ఇప్పటికీ ఎవరిని అయినా పోలీసులు ఇబ్బందులు పెడితే ఈ విషయాన్ని కేంద్ర అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కేసుల్లో కేసుల్లో న్యాయశాఖ పక్షాన నిలబడ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ బెయిల్ లకు, స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఈ ఘటనకు కారణమైన వారికి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, ఏం ఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, బిజెపి నాయకులు విటలేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఉజ్వల భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



జిల్లా ఎస్పీ బాలస్వామి



మెదక్, జూన్ 29 (ప్రజాస్వరం) :

చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ, సమన్వయంతో పని చేసి చిన్నారులను బాల్యాన్ని కాపాడుదామని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో జూలై 1 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్-Xలో జిల్లా పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కలిసి పనిచేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పి పోయిన, వివిధ రకాల బాల కార్మికులు వారు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో పని చేస్తూ వదిలి వేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా జిల్లాలోని రెండు సబ్ డివిజన్ లకు గాను రెండు ఆపరేషన్ ముస్కాన్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. బాల కార్మికులుగా పట్టుకున్న పిల్లలను స్టేట్ హోమ్ కు పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ సంయుక్తంగా సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎస్పీ గారు తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరి కి గురి కాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఎవరైనా బాలకార్మికులను పని లో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన, తప్పిపోయిన, వదిలి వేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా మానసిక, లైంగిక దోపిడి కి గురవుతున్న బాలలను చూసినప్పుడు, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు 1098 లేదా డయల్ 100, 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి మహేందర్, డి.ఈ.ఓ రాధా కిషన్, ఆర్.డి.ఓ లు రమాదేవి, జయ చంద్రారెడ్డి, ఏవో డీఎంహెచ్వో డాక్టర్ నవీన్, ఏ.ఎల్.వో లు సత్యేంద్ర ప్రసాద్,రాజు, డిసిపిఓ కరుణ శీల, ఎస్.డబ్ల్యు - డీసీపీడబ్ల్యూ, శ్రీనివాస రావు, డబ్ల్యుసీ డి శంకర్ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూమాతకు ఆరోగ్య కార్డులు

**వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ**



రామాయంపేట, జూన్ 29 (ప్రజాస్వరం) :

రైతులకు పంట దిగుబడులు భూమి సారాన్ని బట్టి వస్తుంటాయి కానీ భూమిలో ఎంత సారం ఉందో తెలియక రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడి, అనవసరంగా వారికి పెట్టుబడులు పెరిగి క్రమేణా భూసారం కూడా తగ్గిపోతుందని వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ తెలిపారు. రైతుల కష్టం, భూసారం వృధా కాకుండా నేల స్వభావం పై రైతులలో అవగాహన కలిగి దానికి తగినట్టుగా ఎరువుల ఖర్చులు తగ్గించుకుంటూ, ఆ నేల కు అనువైన పంటలు పండిస్తే రైతులకు లాభాలతో పాటు భూసారాన్ని కాపడగలమని భావించిన కేంద్ర ప్రభుత్వం భూసార పరీక్ష లకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా కు ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసారన్నారు. 2024-25 సం మెదక్ జిల్లాలో నార్సింగ్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గుర్తించారని ఆమె తెలిపారు. మెదక్ జిల్లాలో చాలా మండలాల్లో ముందుగానే సాగు ప్రారంభం అవ్వగా, రామాయంపేట ఏడీఏ పరిధిలోని నార్సింగ్ మండలంలో కొద్ది ఆలస్యంగా నాట్లు, ఇతర పంటలు వేయనున్నారని అందువల్ల నార్సింగ్ లోనే ప్రాజెక్టును మొదలు పెట్టాలని అధికారులు భావించారన్నారు. మండల వ్యాప్తంగా 12356 ఎకరాల భూమి ఉండగా 5439 మంది రైతులకు చెందిన 8035 ఎకరాల భూమిలో సాగు చేస్తున్నారని తెలిపారు. నేల స్వభావాన్ని తెలుపుతూ 5105 ఎకరాలు చల్క, 1680 ఎకరాలు నల్ల రేగడి, 1250 ఎకరాలు ఎర్ర నేలలున్నాయన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద మండలం నుంచి 1607 మట్టి నమూనాలు సేకరించాలని లక్ష్యాన్ని పెట్టారని పేర్కొన్నారు. గతంలో 25 ఎకరాలకు ఒక మట్టి నమూనాను సేకరించేవారని, ప్రస్తుతం రెండున్నర ఎకరా (హెక్టార్) కు ఒక నమూనా సేకరించనున్నారన్నారు. ప్రతి వ్యవసాయ క్లస్టర్లో ఒక ఆదర్శ రైతును ఎంచుకుని రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ప్రదర్శన క్షేత్రం నిర్వహించి, జులై 10 లోపు మట్టి నమూనాల సేకరణ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. నమూనాల వివరాలను "సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్ మొబైల్ యాప్" లో నమోదు చేసి, జులై 31 వరకూ నమూనాలను పరీక్షా కేంద్రాలలో విశ్లేషణ జరిపి, ఆగస్టు రెండో వారంలో వాటి ఫలితాలను "ఆరోగ్య కార్డు" రూపంలో రైతులకు అంద జేయనున్నారని చెప్పారు. ముందుగా వానాకాలంలో 40 శాతం మేర పరీక్షలు పూర్తి చేసి మిగతా పరీక్షలు ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. భూసార పరీక్షా ఫలితాల ద్వారా రైతులకు వారి నేలలో ఎలాంటి పంటలను వేయాలి, ఎంత ఎరువులను వాడాలి అనే విషయాల పై పూర్తి సమాచారం తెలుస్తుందని, దాంతో రైతులకు భూమిలో సారం పెరగడం, పంట దిగుబడులు పెరగడంతో పాటు ఎరువుల ఖర్చులు కూడా తగ్గిపోయి లాభాలు చేకూరుతాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మండల పరిధిలోని శేరిపల్లి, వల్లూరు లలో మట్టి నమూనాలు సేకరించగా, భీమ్రావు పల్లిలో నమూనాల సేకరణ శనివారంతో పూర్తి అయ్యాయన్నారు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా మట్టి నమూనాల సేకరణ చేస్తామని నార్సింగ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**జిల్లా విద్యాధికారి మెదక్ రాధా కిషన్**



మెదక్, జూన్ 29 (ప్రజా స్వరం) :

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని మెదక్ డిఇఓ రాధా కిషన్ అన్నారు శనివారం మెదక్ మండలం తిమ్మక్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సిద్దిరాములు పదవి విరమణ అభినందన సభ లో జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే భాగ్యం దక్కుతుందని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందజేసిన సిద్దిరాములు సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదని సమాజంలో ఉపాధ్యాయుని ఉన్న గౌరవము వేరే ఏ ఇతర ఉద్యోగులకు ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, పీఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి , మెదక్ మండల నోడల్ అధికారి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరుబయట చెత్త వేసిన వారికి కౌన్సెలింగ్

ఆందోల్, జూన్ 29 (ప్రజాస్వరం) :

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తిలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వ్యక్తులను గుర్తించి శనివారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ హెచ్చరించారు. చెత్త సేకరణకు వచ్చే ఆటోలోనే చెత్తను వేయాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే భారీ జరిమానాలు విధిస్తామని స్థానికులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్పిలు మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# మాజీ ఎమ్మెల్యే హనుమంతరావుని కలిసిన మండల నాయకులు

**రామాయంపేట, జూన్ 29 (ప్రజాస్వరం) :**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మైనంపల్లి హన్మంతరావు హైదరాబాద్ నుంచి రామాయంపేట మండలం లక్ష్మాపూర్ వెళ్లి తిరుగు ప్రయాణంలో జాతీయ రహదారి 44 పై వెళ్తున్న సందర్భంగా నార్సింగ్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ హన్మంతరావు కు మండలంలో జరగాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకొని రాగా సానుకూలంగా స్పందించారు. మండలాభివృదికి తాను కట్టుబడి ఉన్నానని, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీనిచ్చారు. అందుకు నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ టెలికాం బోర్డు సభ్యులు అంచనూరి రాజేష్, మాజీ ఎంపీపీ బోయిని ప్రభాకర్, చందు యాదవ్, శంకర్ నాయక్ లు హన్మంతరావును కలిశారు.



## ఘనంగా కాశీ శివాలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



**మెదక్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

మెదక్ పట్టణంలోని పెద్ద బజార్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీ శివాలయంలో శనివారం ఆలయ అధ్యక్షులు సోమకృష్ణ , సంఘ కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం పుణ్య వచనము, వాస్తు పూజ, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అలాగే సోమవారం రోజు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. కావున పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కాశీ శివాలయ కమిటి అధ్యక్షుడు సోమ కృష్ణ, ఉపాధ్యక్షుడు సంగ కృష్ణ, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, సెక్రటరీ సంగ శ్రీకాంత్, ఆలయ కమిటి సభ్యులు ఆనందం, ఆంజనేయులు, శ్రీకాంత్, అనంత్ బాబు, వేంకటేశం, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అందరూ కలిసి రావాలి..

**జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి**



**రామయంపేట, జూన్ 29 (ప్రజాస్వరం) :**

నార్సింగ్ మండల కేంద్రానికి అతి ముఖ్యమైన నర్సంపల్లి నుండి సుతార్ పల్లి, నార్సింగి నుండి మిర్జాపల్లి, నార్సింగి నుండి శాలీపేట లింకు రోడ్లు మండల అభివృద్ధికి ఎంతో అవసరమని నార్సింగి జెడ్పీటీసీ బాణాపురం క్రిష్ణారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రం నుండి శాలీపేటకు నిర్మాణం లో ఉన్న రోడ్డు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన నార్సింగి అభివృద్ధి చెందాలంటే చుట్టూ పక్కల గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగించడానికి లింకు రోడ్లు అవసరమని గతం లో ఇప్పటి మెదక్ ఎమ్మెల్యే అప్పటి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టి తీసుకు వెళ్లానని, అందుకు సానుకూలంగా స్పందించిన కొత్త ప్రభాకర్ రెడ్డి నార్సింగి - శాలిపెట్ రోడ్డు నిర్మాణం కొరకు జెడ్పీ నిధుల నుంచి 15 లక్షల నిధులు మంజూరు చేశారని, ఇప్పుడు మళ్ళీ కల్వర్టు, గ్రావెల్ నిర్మాణం కోసం మరో 10 లక్షలు జెడ్పీ నిధుల నుంచి మొత్తం 25 లక్షలు కేటాయించారని తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి ఇక్కడి రైతులు సహకరించాలని, రోడ్డు నిర్మాణం జరిగితే వ్యవసాయ పొలాలకు వెళ్ళడానికి, అటు వైపు గ్రామాలకు రాక పోకలు సాగించేందుకు, వరి కోత యంత్రాలను,ఆ పెద్ద వాహనాలను తీసుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని, తద్వారా మండల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ రొడ్డును బైపాస్ రోడ్డుగా వాడుకుంటే అన్ని విధాలుగా మండల, పరిసర గ్రామాల ప్రజలకు అనువుగా ఉంటుందని, ఈ రోడ్డుకు మెటల్ రోడ్డుగా చేసుకునేందుకు ఎమ్మెల్యే గారితో మాట్లాడదామని, అందుకు అందరి సహకారం కావాలన్నారు. ఎమ్మెల్యే తప్పకుండా ఇంకా నిధులు మంజూరు చేస్తారని నమ్మకాన్ని జెడ్పీటీసీ వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, వార్డు సభ్యులు జోగు జీవన్ కుమార్, గణేష్, రోమాల రాజు, పరిసర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో లేగదూడ మృతి

**వికారాబాద్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఉమ్మడి మద్దూరు మండలం గోకుల్ నగర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కావలి కృష్ణయ్యకు చెందిన లేగ దూడపై చిరుత దాడి చేసిన ఘటన రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామ శివారులోని పొలం దగ్గర పశువులను కట్టివేసి ఇంటికి వెళ్ళిన రైతు శనివారం ఉదయం ఉదయం పొలానికి వెళ్లి చూడగా లేగ దూడపై చిరుత దాడి చేసినట్లు తెలిపారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్

**కూకట్‌పల్లి, జూన్ 29 (ప్రజాస్వరం) :**



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 2సి లో రూ: 16లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ అరుణ్, రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురునాథ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**రామాయంపేట, జూన్ 29 (ప్రజాస్వరం) :**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, రైతులకు పంద్రాగస్టు లోపే రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్ర నూతన భవనాన్ని మెదక్ ఎమ్మెల్యే రోహిత్, డిసిసి ఉమ్మడి జిల్లా చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి తో కలిసి భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో, అభివృద్ధి పనుల విషయమై, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. వచ్చే నెల నాలుగో తేదీన ఎంపీటీసీలు జడ్పీటీసీల కాలపరిమితి ముగియనుండడంతో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి దంపతులకు, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గ్రామాలలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు మళ్లీ వ్యవసాయం పండుగ కావాలనేదే సీఎం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ శాఖ సంచాలకులు విజయనిర్మల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ చైర్మన్, ఎంపిటిసి లు శివ కుమార్, ప్రసాద్ గౌడ్, మేడి నగేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్ రెడ్డి, రాజి రెడ్డి, మన్యం మైనంపల్లి రంగారావు, యాదవ రావు, పోతురాజు మనోజ్ కుమార్, జనార్ధన్, పూలపల్లి యాదగిరి యాదవ్, ఎంపీడీవో దామోదర్, తాసిల్దార్ మన్నన్, ఇన్చార్జి ఎంఈఓ బుచ్చయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ కొడుకు మృతి

**ఎల్లారెడ్డి, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఎల్లారెడ్డి మండలం గండిమాసానిపేట్లో రాత్రి ఆస్తి తగాదాల్లో తండ్రి కొడుకుల మధ్య జరిగిన ఘర్షణలో కొడుకు ప్రాణాలు కోల్పోయాడు. శనివారం డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ. ఆస్థి గొడవలో మద్యం మత్తులో తండ్రి వెంకటేశం, కొడుకు సాయిలు (40) పై దాడి చేయగా కొడుకు అక్కడికక్కడే మృతి చెందగా, ఇంటి ఎదురుగా ఉన్న కాల్వలో శవాన్ని పడేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఆపరేషన్ నిమిత్తమై రక్తదానం చేసిన రాకేష్

**కామారెడ్డి, జూన్ 29 (ప్రజాస్వరం) :**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎండి అప్నాన్ (14) గుండెలో రంధ్రం కారణంగా ఆపరేషన్ నిమిత్తమై ములుగులో గల ఆర్వీఎం వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా, పట్టణ కేంద్రానికి చెందిన రాకేష్ మానవతా దృక్పథంతో స్పందించి అక్కడికి వెళ్లి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ డాక్టర్ బాలు శనివారం తెలిపారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రాకేష్ ను పలువురు అభినందించారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**జుక్కల్, జూన్ 29 (ప్రజాస్వరం) :**

యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజంపేటలో చోటుచేసుకుంది. రాజంపేటకు చెందిన జోగిపేట రంజిత్ రెడ్డి(25)కి మతిస్థిమితం సరిగా లేక ఏ పని చేయకుండా గ్రామంలో తిరిగేవాడు. తరచూ ఇంట్లో గొడవలు పడుతుండడంతో కుటుంబ సభ్యులు వేరే ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో రంజిత్ రెడ్డి గురువారం ఇంట్లో దూలానికి తాడుతో ఉరివేసుకున్నాడు. మృతుడి తండ్రి బాల్రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంపత్ తెలిపారు

## ఇంటి పన్నులు చెల్లించకపోతే నోటీసులు జారీ

**బాన్సువాడ, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఇంటి నల్ల పనులు చెల్లించకపోతే తక్షణమే నోటీసులు జారీ చేయాలని భిక్కనూరు మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో పన్నుల బకాయిలు పేరుకపోతున్నాయని చెప్పారు. దీంతో గ్రామాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయడం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పన్నుల వసూలుపై జీపీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## మా ఇంటికి దారి చూపండి సార్..



**రామయంపేట, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఇంటికి వెళ్లే దారి లేక నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది, అధికారుల చుట్టూ తిరిగిన దారి ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ కుటుంబ సభ్యులు గత 30 సంవత్సరాలు క్రితం ఇంటి నిర్మాణం చేపట్టుకున్నారు. అయితే గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవన నిర్మాణం పక్క నుండి వారికి దారి ఉండేది. అయితే గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య, గొల్ల ఎల్లయ్య అనే ఇద్దరు వ్యక్తులు తమ ఇంటికి వెళ్లే రహదారిని మూసివేసి గోడ నిర్మించారు. దీంతో ఇంటి కి వెళ్లే దారి లేక ఇంటి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తుంది. గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న రహదారిని తిరిగి ఏర్పాటు చేయాలని నిర్మించిన గోడను తొలగించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆగస్టు 15లోగా ఏకకాలంలో రుణమాఫీ



**పరిగి, జూన్ 29 (ప్రజాస్వరం) :**

ఆగస్టు 15లోగా ఏకకాలంలో రూ. 2 లక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో 48 మంది అర్హులైన మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు బాలయ్య, శైలజ, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధిపై కలెక్టర్ల సమీక్ష

**కొడంగల్, జూన్ 29 (ప్రజాస్వరం) :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్త పాట్ నాయక్ సమీక్ష నిర్వహించారు. మంజూరైన అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్బీ రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.